# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**



16లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 25, జనవరి 2024 16 పేజీలు





- మేనిఫెస్టోలు రూపొందించే పనిలో నిమగ్నం
- టిక్కెట్‌లకై ఆశావహుల ప్రయత్నాలు
- నియోజకవర్గ సమీక్షల నిర్వహణకు సిద్దమవుతున్న బిఆర్ఎస్
- ఆరు గ్యారెంటీల అమలుకై కాంగ్రెస్ చర్యలు
- మెజార్టీ స్థానాలు గెలుపుకై బిజెపి దృష్టి

# ఎన్నికలకు రాజకీయ పక్షాల సమాయాత్తం

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ మాసంలో జరగనున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సమాయాత్తమవుతున్నాయి. ఆయా పార్టీలు వ్యూహాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అసెంబ్లీ నియోజకవర్గ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్నారు. ఏప్రిల్ రెండవ వారంలో ఎన్నికలు జరగవచ్చని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని ఆయ పార్టీల శ్రేణులు భావిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రంలోని జిల్లా స్థాయి ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి లోక్‌సభ ఎన్నికలకు సిద్దం కావాలని ప్రణాళికలను సిద్దం చేసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలు అనుకున్న సమయంలోనే జరుగుతాయని భావిస్తున్నారు. దీంతో పొలిటికల్ హీట్ రోజు రోజుకు పెరుగుతుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపితో పాటు వామపక్షాలు సైతం ఎన్నికల కదన రంగంలోకి దూకనున్నాయి.

2వ పేజీలో...



# 100 రోజులలో అభయ హస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

బొమ్మలరామారం, ప్రభాతవార్త : వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్త 6 గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో 6 కోట్ల 31 లక్షలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మైలారం గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దావఖానా నూతన భవనాన్ని ప్రారంభించి పల్లె దావకాన నిర్వాహన, పేషంట్లకు బెడ్లు ఏర్పాటుకు మంత్రి తన స్వంత డబ్బులు రూ.50వేలు స్వయంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. హాజీపూర్‌లో నిర్మిస్తున్న బ్రిడ్జిని ఆరు నెలల లోపు పూర్తి చేస్తామన్నారు.

2వ పేజీలో...

**హాజీపూర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక నేటితో నెరవేరింది**

**తొలిసారి మంత్రిగా మండలానికి రావడంతో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**



# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి :

**జిల్లా ఎస్‌పి చందనాదీప్తి**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి చందనాదీప్తి అధికారులను ఆదేశించారు.

9లో...

# ఎన్నికలకు రాజకీయ పక్షాల సమాయాత్తం

మొదటి పేజీ తరువాయి

పక్కా రచణాలికతో ముందుకు సాగేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. మేనిఫెస్టోలను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఓటర్లను ఆకర్షించేలా మేనిఫెస్టోలను తయారు చేసి ఎన్నికల్లో లబ్దిపొందేందుకు ప్రయత్నిసు_న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు ఓటర్లను ఆకర్షించడంతో ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెల్చుకుని రాష్ర ్టంలో అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు జరుగుతున్నాయి. మిగతా నాలుగింటిని లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే లోపే అమలు చేసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత వ్ంం కృషి చేస్తుంది. మెజార్టీ స్థానాల్లో గెలుపొందాలంటే గ్యారెంటీలు అనుకున్న సమయంలోపు అమలు చేయక తప్పదు. అంతే కాకు ండా నోటిఫికేషన్ జారీ లోపే మెగా డిఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను పెంచి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా దేశ వ్యాప్తంగా వెనుకబడిన వర్గాల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కులగణనను చేపట్టనున్నట్లు మేనిఫెస్టో ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు సన్నద్ధమవుతుంది. బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో కులగణన ఎంతగానో ఉపయోగపడనుంది. బిసి ఓటర్లను ఆకర్షించేందుకు గాను మేనిఫెస్టోలో కులగణన అంశాన్ని ప్రవేశపెట్టి లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్తానాలను గెలుపొందేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. కొంత కాలంగా కాంగ్రెస్ అధిష్టానం ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టో కమిటీని కాంగ్రెస్ నియమించిన సంగతి తెలిసిందే. సదరు కమిటీ మేనిఫెస్టోలో చేర్చాల్సి న అంశాలపై చర్చిసు_ంది. ప్రధానమైన అంశాలు ప్రజల నుండి మంచి స్పందన వచ్చే విషయాలను మేనిఫెస్టోలో చేర్చి విడుదల చేసేందుకు పార్టీ అధిష్టానం చర్చించనుంది. నేడు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హైద్రాబాద్ రానున్నారు. ఎల్‌బి స్టేడియంలో కా ంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించి లోక్‌సభ ఎన్నికల్లో అనురించాల్సి న వ్యూహంపై దిశానిర్దేశం చేయనున్నారు. పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్‌లంతా సమావేశానికి రప్పించేలా పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు చర్యలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు టిక్కెట్‌ల కోసం ప్రయత్నిస్తున్నారు. ఎవరి పంథాలో వారు తమకున్న పలుకుబడిని ఉపయోగించి టిక్కెట్లు సాధించేందుకు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారిని గుర్తించి టిక్కెట్‌ల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత కల్పించనుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొ ండ, భువనగిరి లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ నుండి పోటీ చేసేందుకు ఆశావహులు టిక్కెట్‌ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుంటున్నారు. అధిష్టానం సైతం గెలుపు గుర్రాలకు ప్రాధాన్యత కల్పించేందుకు టిక్కెట్లు ఇచ్చేందుకు మొగ్గు చూపుతుంది. ఇదిలా ఉండగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బిఆర్ఎస్ కూడా లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు పార్టీ కేడర్‌ను సమాయాత్ ్తం చేస్తుంది. ఈ నెలాఖరు నుండి రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ సమావేశాలను నిర్వహించేందుకు బిఆర్ఎస్ నిర్ణయించింది. రోజుకు 10 నుండి 12 చొప్పున శాసనసభ స్థానాల్లో సమీక్షలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 3 నుండి 22 వరకు 17 లోక్‌సభ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు నిర్వహించారు. నివేదికలను పార్టీ అధిష్టానానికి అందజేశారు. అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షలను నిర్వహించి పార్టీ కేడర్‌లో ఉత్తేజాన్ని, విశ్వాసాన్ని నింపి ఎన్నికలకు సమాయాత్తం చేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ముందుకు సాగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో సాగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకుంటున్నారు. 10-12 లోక్‌సభ సీట్లలో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు పార్టీ నాయకత్వం సమాయాత్తం అవుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నిరాశలో ఉన్న వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు వరుస సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ కేడర్‌ను అలర్టు చేస్తున్నారు. లోక్‌సభ ఎని ్నకల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని బిఆర్ఎస్ నాయకత్వం భావిస్తుంది. కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేయకపోతే ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. బిఆర్ఎస్ నుండి టిక్కెట్లు సాధించేందుకు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి టికె ్కట్లు ఇవ్వాలని పలువురు కోరారు. అభిప్రాయ సేరణ అనంతరం గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. కాగా బిజెపి కూడా రాష్ట్రంలో మెజార్టీ స్థానాల గెలుపుపై దృష్టిసారించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తుంది. ఇప్పటికే వరుస సమావేశాలను నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటుంది. ఆశావహులు టిక్కెట్ల కోసం ధరఖాస్తులు చేసుకోగా పరిశీలిస్తుంది. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచ్చే ్ందుకు ముఖ్యంగా బిసిలకు ప్రాధాన్యత కల్పించేందుకు అన్ని కోణాల్లో పరిశీలిస్తుంది. వామపక్షాలైన సిపిఐ, సిపిఎం లోక్‌సభ ఎన్నికలో ్ల అనుసరించాల్సి న వ్యూహాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. వామపక్షాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచేందుకు సమాయాత్తం అవుతుంది. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ సమరానికి వివిధ రాజకీయ పార్టీలు సమాయాత్తం అవుతున్నాయి.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి : జిల్లా ఎస్‌పి చందనాదీప్తి



మొదటి పేజీ తరువాయి

పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసుల లలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్‌నాన్ గ్రేవ్ కేసుల లలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ



చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట పోలీస్‌శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్‌వర్టికల్, టెక్‌టీమ్, స్టేషన్‌రైటర్, కోర్టుడ్యూటీ ఆఫీసర్ తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామాలలో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమావళి పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో యస్.బి డిఎస్పీ సోమ్‌నారాయణ్‌సింగ్, డీఎస్పీ విఠల్‌రెడ్డి, నల్లగొండ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డిసిఆర్‌బి డిఎస్పీ సైదా, సిఐలు, యస్‌ఐ లు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లాలో మంజూరై పెండింగ్‌లోవున్న పనులు సత్వరం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్‌తో కలిసి పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, విద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ ఎస్.ఈ.లు, ఈ.ఈ.లు, డి. ఈ.లతో ఆయా శాఖలు చేపట్టిన పనులు ప్రగతి, పెండింగ్ పనులపై సమీక్షించి సూచనలు చేశారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్‌శాఖ ద్వారా చేపట్టిన అంగన్‌వాడి భవనాలు, పి. హెచ్.సి. సబ్ సెంటర్ భవనాలు నిర్మాణ పనులు ప్రగతి సమీక్షించి మంజూరైన పనులు ఇప్పటివరకు మొదలు పెట్టని పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఇంకా మొదలు పెట్టని పనులు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్‌శాఖతోపాటు మిషన్ భగీరథ, విద్యా, మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు విభజించుకొని మండలంవారీగా పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిపి. భవనాలు, స్మశాన వాటికల నిర్మాణంలోనున్న వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్య మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా కెజిబివి. భవనాలు నిర్మాణం, పి.ఎం.శ్రీ కింద అదనపు గదుల నిర్మాణం పనులు సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో పి.అర్.ఎస్.ఈ తిరుపతయ్య, అర్ అండ్ బి ఎస్.ఈ.రాజేశ్వర్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ది సంస్థ ఈ.ఈ విరూపాక్ష, జడ్‌పిసిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపిఓ. విష్ణువర్ధన్‌రెడ్డి, సిపిఓ బాల శౌరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కొండల్ రావు తదితరులు ఉన్నారు.

### నేడు జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ, అవగాహన సమావేశం...

భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నేడు జనవరి 25న 14వ జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించనున్నట్లు జడ్‌పిసిఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి తెలిపారు. నేడు జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నల్గొండ పట్టణంలో ఉదయం 9.30 గంటలకు ఎన్.జి.కళాశాల నుండి వయా రామగిరి మీదుగా క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఉదయం 10 గంటలకు క్లాక్ టవర్ వద్ద అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన ఈ ప్రకటన లో తెలిపారు.

# ఆడబిడ్డలను బ్రతకనిద్దామంటూ ప్రతిజ్ఞ

**మునుగోడు జనవరి 24 ప్రభాతవార్త :** మండలపరిధిలోని ఊకొండి గ్రామంలో మహిళ శిశు సంక్షేమశాఖ మునుగోడు ప్రాజెక్ట్ కొరటికల్ క్లస్టర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడబిడ్డలను బ్రతకనిద్దామంటూ విద్యార్థినిలతో కలిసి ప్రతిజ్ఞచేశారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని అకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణ అంతా కలియతిరిగి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అలాగే ఆస్పత్రిలోఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాధురి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి, సర్పంచ్ నడిపెల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నార బోయిన రవిముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, దుబ్బ గోపాల్, పాలకూరి యాదయ్య, అనంత లింగస్వామి, చెరుకుపల్లి వెంకన్న,



పాల్వాయి జితేందర్‌రెడ్డి, పాలగోని ప్రకాశ్‌గౌడ్, ఎండి.అన్వర్ పాల్గొన్నారు.

# సాగర్ ఎన్ఎస్పి ఆస్తులను కాపాడండి

**నాగార్జునసాగర్, జనవరి 24, (ప్రభాతవార్త):** నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని నీటి సరఫరా డివిజన్‌కు సంబంధించి నీటి మోటార్ల ట్రాక్లను గుర్తుతెలియని దుండగులు అపహరించారు. హిల్ కాలనీ పాత ఫిల్టర్ హౌస్ దిగువ భాగాన గతంలో నీటిని పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగేది. నూతనముగా పైలాన్ కాలనీలో ఫిల్టర్ హౌస్ ఏర్పాటు చేసిన అనంతరం హిల్ కాలనీ ఫిల్టర్ హౌస్‌నుండి నీటిని సరఫరాచేయడం ఆగిపోయింది. నీటిసరఫరా విభాగానికి చెందిన ఓ అధికారి కార్యాలయము, సిబ్బంది అక్కడే తమ విధులు నిర్వహిస్తుంటారు. ఈ కార్యాలయము దిగువ భాగాన కృష్ణ నది ఒడ్డున నుండి పాత ఫిల్టర్ హౌస్ వరకు సుమారు కిలోమీటర్ మేర నీటి మోటార్ ఏర్పాటు చేశారు. అయితే ఆ ఐరన్ ట్రాకులను గత కొంతకాలంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కిలోమీటర్ పైగా స్తంబాల ట్రాకులను గ్యాసన వెల్డింగ్‌తో ముక్కలు ముక్కలుగా కట్‌చేసి అపహరించారు. సుమారు లక్షల రూపాయలు విలువ చేసే ఐరన్ ట్రాక్‌లను ముక్కలు ముక్కలుగా చేసి కృష్ణానది



ఒడ్డున నుండి పైకి తీసుకరావడం అంతా సులభమైన పని కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం స్థానికులు ఈ వ్యవహారాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేసిన సకాలంలో స్పందించక పోవడం ఫిల్టర్ హౌస్‌కు కూతరేటు దూరంలోనే ఈ దొంగతనం జరగటం స్థానికులకు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడంతో స్పందించిన సంబం ధించిన అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎన్ఎస్పీ ఉన్నత స్థాయి అధికారులు లోతుగా విచారణ చేపట్టి ప్రభుత్వ ఆస్తు లను అపహరించిన వ్యక్తులను, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి :** హిరేకార్ రమేష్, కౌన్సిలర్ నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి మోటార్ కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఐరన్ ట్రాక్‌ను అపహరించిన దొంగలను, సహకరించిన వారినిగుర్తించి కఠినంగా శిక్షించాలి. దొంగతనం జరిగిన సమయంలో విధులలో ఉన్న సిబ్బందిని కూడా విచారించాలి. నందికొండలో అపహరణకు గురవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి.

## జాతీయ బాలిక దినోత్సవంలో భాగంగా బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం

**కేతేపల్లి,జనవరి 24,(ప్రభాతవార్త):** చెరుకుపల్లి కెజిబివి స్కూల్ పరిధిలో (జాతీయ బాలిక దినోత్సవం)లో భాగంగా బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత బాల్య వివాహాలు జరగడం వలన కలిగే నష్టాలు, భ్రూణ హత్యలు జరగడం వల్ల బాలికల నిష్పత్తి తగ్గడం జరుగుతుందని అక్రమరవాణా గురించి, బాలికలు శారీరకంగా ఎదుగుదలకు కావలసిన పోషకాహారం గురించి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రిన్సిపల్, హెల్త్ సిహెచ్ఓ గురుస్వామి, హెల్త్ సూర్వైజర్ దయమని ఉపాధ్యాయులు వసంత, ప్రవంతి,



అంగన్వాడీ సూపర్వైజర్ కళావతి, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి మహేష్, గౌతమీ, అంగన్వాడీ టీచర్స్ ప్రేమలత సుమలత, సునీత పాల్గొన్నారు.

## రాచకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేకు వినతి

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 24 (ప్రభాతవార్త)**



రాచకొండను పర్యాటక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలని, అన్యాక్రాంతమౌతున్న రాచకొండ భూములను పరిరక్షించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బుధవారం పలువురు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.

## పార్టీ కోసం పనిచేస్తే సరైన సమయంలో సముచిత స్థానం కల్పిస్తాం

: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపా దాస్ మున్సి



**చౌటుప్పల్, జనవరి 24 ప్రభాతవార్త:** పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్త, నాయకుడికి సరైన సమయంలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపా దాస్ మున్సి అన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో విస్తృత ప్రచారం చేసిన విభాగాల్లో మొదటి పదో స్థానంలో నిల్చిన మునుగోడు నియోజవకర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దగోని రమేష్‌గౌడ్‌ను గాంధీ భవన్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దివీస్ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, జనవరి 24 ప్రభాతవార్త:** చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం నిరంతరం పాటుపడుతుందని పలువురు సర్పంచులు అన్నారు. మండలంలోని మసీదుగూడెం, పెద్ద కొండూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా మందులను, దివీస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను అందజేశారు. దివీస్ అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంల్లో సర్పంచు వాకిటి భూలక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.



## ఎల్లగిరిలో ఆకట్టుకున్న రామాయణ ధార్మిక కార్యక్రమాలు

**చౌటుప్పల్, జనవరి 24 (ప్రభాతవార్త)**



అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠా సందర్భంగా ఎల్లగిరిలోని భక్తాంజ నేయ స్వామి ఆలయం వద్ద రామాయణ ధార్మిక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. రామునిగా కందగట్ల వెంకట్‌రెడ్డి, సీతాదేవిగా మారగోని రాజేష్‌గౌడ్, లక్ష్మణునిగా బాలగోని గోవర్ధన్ యాదవ్, ఆంజనేయులుగా బాలగోని నర్సింహా, రావణుడిగా మారగోని అశోక్, రామదాసుగా పోలెపల్లి లింగస్వామిలు వేషధారణలతో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదానం చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని తిలకించారు.

## పంతంగి టోల్‌గేట్ వద్ద 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**చౌటుప్పల్, జనవరి 24 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద బుధవారం ఉదయం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా ఆటోను తనిఖీ చేయగా యాదగిరిగుట్ట మండలం లప్పు నాయక్ తండాకు చెందిన దిరావత్ మధు(22), అదే తండాకు చెందిన దిరావత్ రాము(23)లు కలిసి సూర్యాపేట జిల్లాలో తక్కువ ధరకు రేషన్ బియ్యంను కొనుగోలు చేసి అక్రమంగా శంషాబాద్ ప్రాంతంలోని ఓ కోళ్ల ఫారంకు తరలిస్తున్నట్లు సిఐ దేవేందర్ తెలిపారు. ఈ మేరకు వాహనాన్ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## బాలికల గురుకులంలో బాలికా దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 24 (ప్రభాతవార్త)**




చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని బాలికలకు చౌటుప్పల్ సిహెచ్‌సి సూపరిండెంట్ అలివేలు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం బాలికలకు శానిటరీ ప్యాడ్స్, రక్తహీనత నివారణ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద, ఆరోగ్య విద్యావేత్త వసంత, డిపిహెచ్ఎన్ఓ ఏక్తా రాణి, జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్‌రెడ్డి, ఆరోగ్య విద్యావేత్త సత్యనారాయణ, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది భార్గవి, మనీషా, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక ర్యాలీని జయప్రదం చేయాలి

నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త

బిజెపి అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో కోదాడలో ఈ నెల 26న జరిగే కార్మిక కర్షక ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రామాపురం, చాకిరాల, ఎక్లాస్‌ఖాన్‌పేట, తెల్లబెల్లి, రత్నవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్మికులు, కర్షకులను కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పి రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. నిరుద్యోగ సమస్యను తీవ్రంగా పెంచిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేసి రైతాంగానిని నష్టపరిచిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, కన్నెబోయిన సైదులు, సత్యం, వీరబోయిన సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహరావు, సూర్యనారాయణరెడ్డి, వీరస్వామి, కోటయ్య, అశోక్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలి

నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానికంగా బుధవారం సిరి ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. సామాజిక సేవలో స్వచ్ఛంధ సంస్థల పాత్ర అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధిలో వ్యవసాయం ప్రధానమైనదని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే విధంగా రైతులను చైతన్యపరచాలన్నారు. ఆదర్శ రైతులు వాసికర్ల శేషుకుమార్, మారిశెట్టి నర్సింహరావు, నాగిరెడ్డి వెంకటరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, జడ్పీటీసీ బాజాల కవిత నాగరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంపిటిసి గుండు శ్రీను, తహసీల్దార్ హేమామాలిని, వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు, సంస్థ వ్యవస్థాపకులు మొలగూరి గోపి, పాతకొట్ల శ్రీను, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతో రక్తహీనతను నివారించవచ్చు



నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త

సమతుల ఆహారం తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బాలికలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపిపి జ్యోతి మాట్లాడారు. 13-17 సంవత్సరాల విద్యార్థులు తప్పనిసరిగా హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. సమతుల ఆహారంతోనే రక్తహీనతకు చెక్ పెట్టవచ్చన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ హర్యానాయక్, సైదులు, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వసంత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించాలి

మునగాల, జనవరి 24 ప్రభాతవార్త



ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు నిర్వహించాలని ఎంపిపి యలకా బిందు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయాలని. ముందస్తు ప్రణాళికలతో విధులు నిర్వహించే విధంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అసౌకర్యానికి గురి కాకుండా పనులు చేపట్టాలన్నారు. వేసవి ఎద్దడిని అతిక్రమించేందుకు ముందస్తుగానే బోర్లు, మోటార్లు సక్రమంగా నడిపించే విధంగా చూడాలన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనులు, రోడ్ల నిర్మాణాలు తదితర అంశాలపై, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో విజయలక్ష్మి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపిటిసి ఉప్పుల రజిత జానకిరెడ్డి, ఎంపీవో భూపాల్‌రెడ్డి, పిఆర్ఎఈ రాము, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామానుజం గణిత పరీక్షలో తేజ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త



తెలుగు రాష్ట్రాలలో గణిత పరిశోధనకు పేరుగాంచిన సంస్థ రామచంద్రాపురంకు చెందిన రామానుజం ఎడ్యుకేషన్ సొసైటీ గణితంలో చురుకైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం 6-10వ తరగతి విద్యార్థుల కోసం రామానుజం మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. ఈ విద్యాసంవత్సరానికి నవంబర్ 7, డిసెంబర్ 22న రెండు విడతలుగా ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో కోదాడ పట్టణానికి చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు 10 మంది గణిత ప్రతిభా పరీక్షల్లో ప్రతిభ సాధించి సర్టిఫికెట్, పతకం, ట్రోఫీలను గెలుపొందారు. ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావు, ఇతర గణిత ఉపాధ్యాయులు బద్రినాథ్‌రెడ్డి, బ్రహ్మరెడ్డి, రేణుకలు అభినందించారు.




## విద్యార్థులకు రక్త పరీక్షలు

కోదాడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త



ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని పట్టణంలోని సిసిరెడ్డి పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటా చలం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపాఠశాలలోని 8 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కె మెడికల్ టీమ్ వారు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఐరన్ మాత్రలు అందజేయడం జరుగుతుంది. ప్రతి రోజు 100 మందికి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ నాజియా, ఎంఈవో సలీం షరీఫ్, మెడికల్ ఆఫీసర్లు శైలజ, అశోక్‌కుమార్, ఫార్మాసిస్టు మంగమ్మ, ఎఎన్ఎం కుర్షిదా, ఆశాలు సావిత్రి, నాగేంద్ర పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మృతి

నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నేమమ్రి గురవయ్య(70) బుధవారం మృతి చెందారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. పలువురు నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ అనసూర్యమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి నేమమ్రి వెంకటమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు గుజ్జా ఆంజనేయులు తదితరులు సంతాపం తెలిపారు.

## పెండింగ్ చలానాలను గడువులోగా చెల్లించాలి

**మునగాల, జనవరి 24 ప్రభాతవార్త :** ఈ నెల 31వ తేదీలోగా రాయితీతో కూడిన చలానాలను చెల్లించాలని ఎస్ఐ లోకేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు వాహన నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణించే క్రమంలో విధించిన జరిమానాలు ఈ నెల 31 వరకు రాయితీతో చెల్లించవచ్చన్నారు. ప్రతి వాహనదారుడు రాయితీతో కూడిన జరిమానాలు విధిగా చెల్లించి పోలీసులకు సహకరించాలన్నారు. వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, జాతీయ రహదారిపై నడిపే వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ లైసెన్స్, వాహన సంబంధిత పత్రాలు, ఇన్స్యూరెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు. లేని పక్షంలో జరిమానాలు తప్పవన్నారు.

## ప్రణాళిక తయారీకై ప్రత్యేక సమావేశం

**నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలను తయారు చేసేందుకు ఈ నెల 27న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సయ్యద్ ఇమామ్ తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలన్నారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. బిడిపిపి 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికలను తయారు చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నందున సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జనవరి 24 ప్రభాతవార్త*



క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మండలంలోని ధర్మోజిగూడెం గ్రామంలో వెస్ట్ చౌటుప్పల్ ప్రీమియర్ లీగ్-1 టోర్నమెంట్‌ను బుధవారం జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, డిసిసి సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, సిఐ దేవేందర్‌లు పాల్గొనగా, వారితో కలిసి మున్సిపల్ చైర్మన్ రాజు క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధయ క్షులు రాచకొండ భార్గవ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు

*నాగార్జునసాగర్, జనవరి 24, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని బుధవారం హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో నందికొండ కౌన్సిలర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకి అభినందనలు తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్‌లు మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మంగ్తా నాయక్, హీరేకార్ రమేష్ జీ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నందికొండ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్, ఎస్‌సి జిల్లా నాయకులు ఆదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 24:*



ఈనెల 289వ తేదీన శాలిగౌరారంలోని సీఎంఆర్ ఫంక్షన్‌లో నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదరిశ పెరుమాళ్ల వెంకటేశం పిలుపునిచ్చారు. బుధవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశాల పోస్టర్లను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధ రించాలన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల= బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి రాచమళ్ల రమాదేవి, మండల అధ్యక్షుడు మన్నెం వెంకటేశ్వర్లు, చింతపల్లి రవీందర్, కృష్ణమూర్తి, కొడుమూరి వెంకట్‌రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, మద్దెల ప్రసాద్, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్,, రామకృష్ణారెడ్డి, చంద్రయ్య, షరీఫ్, రాజా, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా మేడి సైదులు ఎన్నిక

*గుర్రంపోడ్, జనవరి 24, ప్రభాతవార్త:*



మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన మేడి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వడ్ల హన్మంతు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మేడి సైదులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని ఆయన అన్నారు. మేడి సైదులు ప్రస్తుతం గుర్రంపోడ్ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుడిగా పనిచేస్తున్నారు.

## వట్టిపల్లి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పల్లె రవికుమార్‌గౌడ్



*మర్రిగూడ, జనవరి 24 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామ సర్పంచ్ కల్లు స్వాతి నవీన్‌రెడ్డి అత్త కల్లు జయమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ మాజీ గీత కార్మికుల కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొద్దిసేపు వారితో మాట్లాడి మృతురాలి భర్త రాంరెడ్డి, కుమారుడు నవీన్‌రెడ్డిని ఓదార్చారు. అనంతరం జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పులి రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కొంపల్లి నాగరాజుగౌడ్, నాయకులు బండి నాగేష్, తుప్పరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికాదినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 24:*



జాతీయ బాలక దినోత్సవాన్ని అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.రమాదేవి మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో పథకాన్ని తీసుకువచ్చిన సందర్భంగా మన భారత ప్రభుత్వం 2008 నుంచి జనవరి 24 నేషనల్ గర్ల్ చైల్డ్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఆడపిల్లలలో సామాజిక అవగాహన పెంచడమే కాకుండా విద్యా, ఆరోగ్య రంగాల్లో బాలికలు మరింత చురుకుగా ఉండేలా చూడడం కోసం ఈరోజును ప్రత్యేకంగా కేటాయించారన్నారు. ఆడపిల్లలకు అడ్డుగా ఉన్న ఎన్నో విషయాలపై పోరాడడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ బాలిక అభివృద్ధి మిషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం మహిళలచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ గోవిందమ్మ, వజ్రమ్మ, సునీత, నాగజ్యోతి, మంగమ్మ, సుకన్య, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి


*మర్రిగూడ, జనవరి 24 ప్రభాతవార్త*



ఈ నెల 28వ తేదీన శాలిగౌరారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కెజిబివి, ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కెజిబివి స్పెషల్ ఆఫీసర జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధి ఎన్. ఆంజనేయులు, కె. శ్రీను, కె. వెంకటేశ్వర్లు, ఎం. విజయలక్ష్మి, ప్రియదర్శిని, కెజిబివి ఉపాధ్యాయులు సిహెచ్. విజయలక్ష్మి, సునీత, నాగమణి, కవిత, గంగా భవాని, హారిక, నిఖిత, స్వాతి, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు


*మర్రిగూడ, జనవరి 24 ప్రభాతవార్త*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని టిడిపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి మక్కెన అప్పారావు, మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, టీఎన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, తెలుగు యువత మండల అధ్యక్షుడు దానబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ అవిష్కరణ

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 24:*



ఉమ్మడి అనుముల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అధ్వర్యంలో జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు నడ్డి మల్లేష్ అధ్యక్షతన హాలియా ఎస్.ఐ. శోభన్‌బాబు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన నాగరాజుయాదవ్, అంగోతు సర్దార్‌నాయక్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది నాగార్జున, కోశాధికారి లింగాల సైదులు, కార్యదర్శులు రామాంజి, సందీప్, రవీందర్‌రెడ్డి, అస్లాం, రాకేష్, మహేష్‌నాయుడు, శ్రీరామ్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, మర్రెడ్డి, నవీన్, శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆద్వర్యంలో త్రాగు నీరు అందించాలని వినతి

**చిలుకూరు, జనవరి 24 ప్రభాతవార్త :**



త్రాగు నీటి కోసం సాగర్ నీటిని విడుదల చేసి ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యలను తీర్చాలని కోరుతూ మమండలకేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సిపిఎం ఆద్వర్యంలో డిప్యూటీ తాహశీల్దార్ కరుణ శ్రీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో చేరువులు,కుంటలు ఎండిపోతుండటంతో భూగరర్భజలాలు అడుగంటి త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉదన్నారు. తక్షణమే త్రాగు నీటి కోసం సాగరర్ నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిపిఎం జిల్లా కకమిటీ జే నరసింహారావు, వెనేపల్లి వెంకటేటవ్వరావవు, సిపిఎం మండల కార్యర్శి నాగేటి రాములు, లింగయ్య, వెరెకటయ్య, మల్లయ్య,కృష్ణ తదితరులున్నారు.

## గౌడ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిలుకూరు, జనవరి 24 ప్రభాతవార్త :**



మండలంలోని బేతవోలు గ్రామంలో గౌడ సంఘం ( కౌడిన్య ) క్యాలెండర్‌ను సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య బుధవారం స్తానిక సేంటర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గౌడ సంఘ క్యాలెండర్‌ను ముద్రించే విదంగా యువత కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బత్తిని రాములు,బెల్లంకొండ వీరయ్య,బిట్టు అంతయ్య,తదరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

**చండూరు,24జనవరి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల లలో రాణించాలని,విద్యాబుద్దులు నేర్చుకోవాలన్నారు. రక్తహీనత రాకుండా రాగిజావ తదితర పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అమ్మాయిలు అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బాల కార్మికత, అత్యాచారాలు, బాల్య వివాహాలు , నిరక్షరాస్యతలపై బాలికలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ తీగల సుభాష్, విబికె పి.పుష్పలత, అంగన్వాడీ టీచర్లు టి.శిరీష,ఎం.పుష్పవేణి ,వార్డు మెంబర్ పెండ్యాల గీత ,ఆశా వర్కర్లు పి.ధనమ్మ, కె.వెంకటమ్మ,పిల్లల తల్లిదండ్రులు,పాల్గొన్నారు

# బాలుడి హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదీ శిక్ష

**నల్లగొండ అర్బన్,జనవరి 24, ప్రభాతవార్త:**

నల్లగొండ మండల పరిధిలో జరిగిన బాలుడి హత్యకేసు ఘటనలో ఇద్దరికీ జీవిత ఖైదు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తీర్పునిచారు. నల్లగొండ మండలం బుద్దారం గ్రామానికి చెందిన పాలేటి విజయభర్త వెంకన్న, అదే గ్రామానికి చెందిన తోకల వెంకటరెడ్డితో అక్రమ సంబంధం పెట్టుకొని, వారి అక్రమ సంబందం విషయం పాలేటి విజయ చిన్న కుమారుడైన నాగరాజు (9) తన తండ్రికి చెప్తా అని అన్నందుకు పాలేటి విజయ తోకల వెంకటరెడ్డి ఇద్దరు కలిసి తేది 21 ఫిబ్రవరి 2020న పాలేటి విజయ ఇంట్లోనే టవల్‌తో ఆమె కుమారుడి గొంతు నులిమి హత్యచేశారు. చనిపోయిన నాగరాజు మెడకు ఉన్న నల్లటి మచ్చను చూసి బుద్దారం గ్రామస్తులు అనుమానించి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటి సిఐ భాష, ఎస్ఐ వెంటనే స్పందించి ఘటన స్థలానికి వెళ్ళి అనుమానంతో డెడ్‌బాడి హాస్పిటల్‌కు తరలించారు. మృతిని తండ్రి పాలేటి వెంకన్న, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా ఈకేసులో చార్జిషీట్ వేశారు. న్యాయస్థానం పిడిజె కోర్టు నల్లగొండ పాలేటి విజయ, తోకల వెంకటరెడ్డి ఇద్దరికి జీవిత ఖైదు శిక్ష విధించారు. కేసును త్వరిత గతిన పరిశోధన ముగించి చార్జ్‌షీట్ వేసిన సిఐ భాషా, అప్పటి ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత సిఐ పిఎన్‌డి ప్రసాద్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, పిడిజె కోర్టు పిపినందనపల్లి శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్స్ సుమన్, సురేష్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని నల్లగొండ జిల్లా ఎస్‌పి చందన దీప్తి అభినందించి ప్రతి కేసును శిక్ష పడే విధంగా పరిశోధన చేయాలని సూచించారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

– సూపర్ వైజర్ నాగమణి

**తిరుమలగిరి సాగర్, జనవరి 22, ప్రభాతవార్త:**

బాల్య వివాహాలను అరికట్టాలని సూపర్ వైజర్ నాగమణి అన్నారు. బుధవారం ఐసిడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ పిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అన్నారు. బాలికల నిష్పత్తి 2011 జనాభా లెక్కల ప్రకారం 1000 మంది బాలురకు 923 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అడ పిల్లలని తెలుసుకొని కడుపులో ఉండగానే భ్రుణహత్యను చేస్తున్నారన్నారు. ఇలా చేయడం వలన అడపిల్లల నిష్పత్తి తగ్గుతుందన్నారు. అడ పిల్లలు అపద సమయంలో 100, 181, 1098 నెంబర్లను



సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు విజయలక్ష్మి, యాదమ్మ, కేజీబీవీ ఎస్ఓ కవిత, మీనా, పుష్పలత, విమల, బ్యూలారాని, హిమబిందు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ప్రశంసా పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపదాస్ మున్షి

**నల్లగొండ అర్బన్,జనవరి 24, ప్రభాతవార్త:**



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను విస్తృతంగా ఇంటింటా ప్రజలలో చైతన్యం కలిగించినందున తెలంగాణ యువజన కాంగ్రెస్ (ఐవైసి) నల్లగొండ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబాకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపదాస్ మున్షి చేతుల మీదుగా బుధవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీస్కపోయే కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి నల్లగొండ జిల్లా స్థాయిలో 5వ స్థానం, నల్లగొండ అసెంబ్లీలో మొదటిస్థానంలో నిలిచిన షేక్ జహంగీర్ బాబా ప్రచారం నిర్వహించినందున ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, ఇంచార్జి సురభి దేవి, ఖలీద్, జిల్లా అధ్యక్షులు రాజారమేష్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తూకపు యంత్రాల మోసాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**నల్లగొండ అర్బన్,జనవరి 24, ప్రభాతవార్త:**

తూకపు రాళ్ళు యంత్రాలపై వినియోగదారులు అవగాహన పెంపొందించుకోవాలని నల్లగొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం లోని వివిధ ప్రాంతాలలో వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు వినియోగించే తప్పి యంత్రాల పై శాఖ ఆధ్వర్యంలో ముద్రలు వేయడం జరిగిందని వ్యాపారస్తులు వినియోగదారులను మోసం చేసినా, తూకపు యంత్రాలపై ముద్రలు లేకపోయినా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రకాశం బజార్‌లోని కూరగాయల మార్కెట్,ఫిష్ మార్కెట్‌లో అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ శాఖ పరిశీలకులు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రిఫేరింగ్ లైసెన్స్ హోల్డర్స్ పాల్గొన్నారు.

## దీపాదాస్ మున్షిని కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 24:**



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షిని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన యువజన కాంగ్రెస్ కార్యక్రమాలను గుర్తు చేస్తూ మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిర్విరామంగా కష్టపడిన రాజారమేష్‌యాదవ్‌ను, జిల్లా నాయకులను ఆమె అభినందించారు. అనంతరం రాజారమేష్‌యాదవ్ ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సాగు నీరు కోసం రైతుల ధర్నా

**మోతె,24జనవరి,ప్రభాతవార్త:**

ఎస్ఆర్ఎస్‌పి నీరు రావాలని మండల పరిధిలోని బుర్కచర్ల, అప్పన్నగూడెం, రావిపాడు, కూడలి గ్రామాలకు చెందిన రైతులు బుధవారం గోల్ తండాలో ఎస్సారెస్పీ కాలువ వద్ద ధర్నా నిర్వహించారు.చెరువులు, కుంటలలో నీరు తగ్గిపోయి పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెల కొందని, ఎస్ఆర్ఎస్పీ కాలువ ద్వారా చెరువులు,కుంటలు నింపడంవల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని, వేసవిలో త్రాగునీరు ,సాగునీరు సమస్య తీరుతుందని,ప్రజా ప్రతినిధులు స్పందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధరావత్ నాగు నాయక్,లక్ష్మణ్, రాజు ,కృష్ణ, సికందర్, రవీందర్, నెహ్రూ,దేవేందర్, సక్రం, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చంద్రన్న 19వ వర్ధంతి వేడుకలు

...నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, అభిమానులు

....కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, వడ్త్య దేవేందర్ నాయక్

దేవరకొండ,24జనవరి,(ప్రభాతవార్త): దివంగత నేత,కార్మిక కర్షక పక్షపాతి , పేద కుటుంబంలో పుట్టి రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసి అందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన హన్మంత్ చంద్రన్న 19వ వర్ధంతి వేడుకలను బుధవారం దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టు ముందు ఉన్న చంద్రన్న కాంస్య విగ్రహానికి కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడత్య రమేష్ నాయక్లు హాజరై మాట్లాడుతూస్వర్గీయ చంద్రన్న పేద ప్రజల పక్షపాతిగా,కార్మికుల హక్కుల సాధనకోసం ముందుండి పోరాటం చేసిన నాయకుడని కొనియాడారు. రాజకీయంగా, సామాజికంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న చంద్రన్న ఎప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటారని పేర్కొన్నారు. చివరి శ్వాస వరకు ప్రజల కోసం



పని చేశారని,కార్మిక లోకానికి ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఎంతోమంది ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా ఉన్న నాయకుడు చంద్రన్నఅని, ఆయన ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేదల నాయకుడిగా, మంచితనం,మానవత్వం కలిగిన మహోన్నత వ్యక్తిగా పేదల గుండెల్లో నిలిచిన చంద్రన్నతో గతంలో కలిసిఉన్న జ్ఞాపకాలను కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం తాటికోల్ ఎక్స్ రోడ్ వద్ద టిటిడి కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న కుమారులు హనుమంత్ వెంకటేష్గౌడ్, శ్రీనివాస్గౌడ్, రాఘవేంద్రగౌడ్, చంద్రన్న మనుమడు సాయి చంద్ర ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడత్యా రమేష్ నాయక్, జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్,టివిఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి , రాఘవాచారి, చింతపల్లి పుల్లయ్య, గాజుల రాజేష్, కౌన్సిలర్లు చెన్నయ్య, జయప్రకాష్ నారాయణ, శ్రీశైలం యాదవ్, సైదులు, ప్రదీప్, మార్కెట్ డైరెక్టర్ రాములు గౌడ్, ముదిగొండ సంజీవ, హరికృష్ణ, బుచ్చయ్య, హరిదాస్, గెల్వయ్య ,భాస్కరాచారి, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ గుండ్లపల్లి నూతన కమిటీ ఎన్నిక

డిండి,జనవరి 24,(ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుండ్లపల్లి(డిండి) మండల మహాసభలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి యందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఎఫ్.డబ్ల్యు.ఎఫ్ కన్వీనర్ గేర నర్సింహా పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎస్ని రద్దుచేసి, పాత పెన్షన్ అమలు చేయాలని, బదిలీలు, ప్రమోషన్లను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. తదుపరి గుండ్లపల్లి మండల శాఖ ఎన్నికను ఎన్నికల అధికారి గిరి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గుండ్లపల్లి మండల అధ్యక్షులుగా గండమల్ల రామారావు,ప్రధాన కార్యదర్శిగా పవన్ నారోజు, ఉపాధ్యక్షులుగా కాంపల్లి జయ రాజు, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం. సుజాత, కోశాధికారిగా వి.శ్రీనయ్య, మహిళా కన్వీనర్గా ఉషారాణి, ఎఫ్.డబ్ల్యు.ఎఫ్ కన్వీనర్ గా బి.యాదయ్య గార్లు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు,డిండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెంటావతి,సీనియర్ నాయకులు రాజేందర్రెడ్డి, లచ్చిరాం,మురళి, అంజయ్య,ధనలక్ష్మి,యాదయ్య, జ్యోతి, స్వర్ణలత పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల ఏర్పాటుకు గ్రామసభ తీర్మానం

గుర్రంపోడ్, జనవరి 24, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలంలోని బ్రాహ్మణగూడెం గ్రామ పంచాయతీలో భాగమైన కొనాయిగూడెం, పల్లిపహాడ్ గ్రామాలను గ్రామ పంచాయతీ చేయాలని బుధవారం గ్రామ సభలో తీర్మానించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల పెద్దలు మాట్లాడుతూ బ్రాహ్మణగూడెం గ్రామ పంచాయతీలో భాగంగా తమ ఊర్లు ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురు కుంటున్నామని అన్నారు. తమ గ్రామాలు పంచాయతీలుగా ఏర్పాటు చేయుటకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. త్వరలో ఎమ్మెల్యే దృష్టికి,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలవిద్యతోనే బంగారు భవిష్యత్తు

నార్కట్పల్లి, జనవరి 24 ప్రభాతవార్త

ఆడపిల్లలకు మంచి విద్యను అందించడంతోనే భావితరం బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయగలమని నార్కట్పల్లి జడ్పిహైస్కూల్ ప్రిన్సిపల్ డి.రాములు, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, అంజమ్మలు అన్నారు. బుధవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఔసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెటి బచావో బేటి పఢావో కార్యక్రమంలో విద్యార్థినులకు విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, భ్రూణహత్యల కారణంగా తగ్గుతున్న బాలికల నిష్పత్తి, అమ్మాయిల అక్రమ రవాణా, శారీరిక ఎదుగుదలకు కావలసిన పౌష్టికాహారం ప్రాముఖ్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. బాలికల విద్యపై వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం బాలికల సాధికారత ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాలికలను సంరక్షించుకోవాలి

బాలికా దినోత్సవ వేడుకల్లో సూపర్వైజర్ రేణుకారెడ్డి

డిండి,జనవరి 24,(ప్రభాతవార్త

జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు డిండి మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రైమరీ స్కూల్లో, హైస్కూలలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్లు రేణుకారెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎక్కడో ఒకచోట బాలికలు, మహిళలపై దాడులు జరుగుతున్న ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయని, ఇంటా,బయటా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా లైంగిక వేధింపులు, దాడులు నిత్యకృత్యంగా తయారయాయన్నారు. స్త్రీలు మానసికంగా, శారీరకంగా అనేక రూపాల్లో వేధింపులకు గురవుతున్నారని, అటువంటి దాడులు,వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు బాలికలు,మహిళలకు అండగా అనేక చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. సమాజంలోని అసమానతలను తొలగించడానికి, సామాజిక సమతౌల్యాన్ని కాపాడటానికి, బాలికలను సంరక్షించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. వారికి రక్షణగా ఉన్న చట్టాలను సమర్ధంగా వినియోగించు కోగలిగితే స్త్రీ శక్తిని మరే ఇతర శక్తి అడ్డుకోలేదని, మహిళలకు రక్షణగా ఉన్న కొన్ని ప్రత్యేక చట్టాల గురించి జాతీయ బాలికా దినోత్సవం. సందర్భంగా మండలంలోని చెరుకుపల్లి హైస్కూల్లో, కేజీబీవీ స్కూల్లో బాలిక దినోత్సవ సందర్భంగా ఆటలపోటీలు, వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు హెడ్మాస్టర్లు పెంటావతి, అడపాల రాంరెడ్డి, ప్రిన్సిపాల్, టీచర్లు, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సత్యవాణి, చంద్రకళ, లావణ్య పాల్గొన్నారు.




## ప్రపంచ సవాళ్ళను ఛేధించే స్థాయికి ఎన్ఎస్ఎస్ చేరుకవాలి

నార్కట్పల్లి, జనవరి 24 ప్రభాతవార్త:అధునాతన పోకడలతో పోటీపడుతున్న ఈ ప్రపంచంలో వచ్చే సవాళ్ళను ఛేదించే స్థితికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భాగస్వాములు కావాలని, జామాజిక రుగ్మతలను తొలగించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆ దిశగా పూర్తి ప్రయత్నం చేయాలని మహాత్మాగా గాంధి విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ సిహెచ్ గోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం యునివర్సిటీ క్యాంపస్లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.మిగతా యునివర్సిటీలతో పోటీపడుతూ అద్భుతంగా 163యునిట్లతో సమన్వయకర్త పి.మద్దిలేటి ఎన్ఎస్ఎస్ సెల్ను విజయవంతంగా కొనసాగిస్తున్నారని ఆయన అభినందించారు.నాసిక్ , మహారాష్ట్రలో జరిగిన నేషనల్యూత్ ఫెస్టివల్లో యునివర్సిటీ తరపున ప్రదర్శనలు ఇచ్చిన వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.ఈ సమావేశం లో భాగంగా రిసోర్స్ పర్సన్ మూనిక ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లకు పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టంపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ అల్వాల రవి, పాలక మండలి సభ్యులు బి.కృష్ణారెడ్డి, ఉమ్మడి జిల్లాలో ఉన్న వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.




## జియాలజీ విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన

నార్కట్పల్లి, జనవరి 24 ప్రభాతవార్త:శిలల యొక్క రకాలు, వాటి యొక్క వయసును అధ్యయనం , ఖనిజాల గుర్తింపు వంటి విషయాలపై శిక్షణ పొందడానికి మహాత్మాగంధి విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం ప్రథమ సంవత్సర విద్యార్థులు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ జిఎస్ఐటిఐ వారితో కలిసి నల్లగొండ పరిసర ప్రాంతాలలో ఈ నెల 23 నుండి 25 వరకు క్షేత్ర పరిశీలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైద్రాబాదుకు చెందిన సీనియర్ పెట్రాలజిస్టు జె.కె.అరవింద్ ఆధ్వర్యంలో జిల్లాలోని పిట్టంపల్లి, గుమ్మలబావి, దాసరి గూడెం, తదితర పరిసర ప్రాంతాలలో క్షేత్ర పర్యటన జరుగుతుందని సంబంధిన అధ్యాపకులు తెలిపారు.క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థుల అభ్యసనం మరింత సులభతరం ప్రభావవంతంగా ఉంటుందని, ఇటువంటి కార్యక్రమానికి చొరవతీసుకుని ప్రారంభించిన అధ్యాపకులను విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అభినందించారు. ఇందుకు సహకరించిన ప్రిన్సిపాల్ ప్రేమ్ సాగర్కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు కె.మధుసూదన్ రెడ్డి, జి.మచ్చేందర్, ఎం.ఆంజనేయులు, జి.సుధాకర్, బి.వెంకటేశ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# రైతుబంధు ఇచ్చేదెప్పుడు?

- రైతుబంధు సాయం.. నత్తనడకనే
- కర్షకులకు తప్పని ఎదురుచూపులు
- కనికరం చూపని పాలకులు
- 304 కోట్లకు కేవలం 34 కోట్లే జమ

**అదును దాటి సీజన్ గడుస్తున్న రైతుబంధు నిధులు జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ కర్షకులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కాగా రైతుబంధు సాయం నత్తనడకగానే సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం ఎకరంలోపు ఉన్న రైతులకే ఆలస్యంగా నిధులు జమ అవుతున్నాయి. మిగతా వారికి ఇంకా నిధులు అందకపోవడంతో వాటికోసం ఆశగానే అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.**

**గుండాల ప్రభాతవార్త:** తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ ప్రస్తుతం గతంలో కేసీఆర్ సర్కార్ ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు పదివేల చొప్పున పంపిణీ ప్రారంభించింది. యాసంగి పెట్టుబడి కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 271590 మంది రైతులకు రూ.304.78 కోట్లు జమ చేయాల్సి ఉంది. అయితే, ఇప్పటివరకు 102773 మంది రైతులకు గురువారం నాటికి రూ.34.13 కోట్లు జమ చేసింది. రైతుబంధు సాయం నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజు తమ సెల్‌ఫోన్లలో మెసేజ్ చెక్ చేసుకుంటున్నారు. రైతు సాయం జమ కాకపోవడంతో కొంతమంది రైతులు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరగా రైతుబంధు సాయం జన చేయాలని కోరుతున్నారు. పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి యాసంగి పంట సాగు చేసి రైతులు రైతుబంధు సాయం కోసం నిరీక్షిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే వానాకాలం నుంచి రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున డబ్బులు మ చేయనున్నట్టు పేర్కొంది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తోంది. గత ప్రభుత్వం ఏడాదికి రెండు పంటలకు రూ.10వేలు పెట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.5వేలు కలిపి ఇచ్చేందుకు నిర్ణయించింది. కాగా ప్రస్తుత మాత్రం పాత పద్ధతిలోనే రైతుబంధు సాయం పంపిణీకి కొత్త ప్రభుత్వం పచ్చ జెండా ఊపి వారం రోజులు గడిచిపోతున్న నేటికి ఎకరం దాటిన రైతులకు రైతుబంధు నిధులు బ్యాంకుల్లో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ పలువురు రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఏ రైతుకు ఎన్ని ఎకరాల వరకు ఏరోజు జమా చేస్తున్నారో స్పష్టత ఇచ్చే నాధుడే కరవడంతో బక్క చిక్కిన బక్క రైతుల దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హాయంలో రోజుకు ఎకరం చొప్పున పెంచుతూ 15 రోజుల్లో రైతుబంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ జరుగుతుండేది. అది కూడా ఎన్ని ఎకరాలు ఉన్న అంత మొత్తంలో ఎకరానికి రూ.5వేల చొప్పున ప్రభుత్వం రైతుబంధు నిధులను సదర్ రైతు ఖాతాలో జమ చేస్తుండేది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకు రైతుబంధు సాయం చేస్తుందో స్పష్టత లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. చేతిలో చెల్లి గవ్వ లేక సేద్యానికి కావాల్సిన పెట్టుబడుల కోసం గ్రామాల్లోని వ్యవసా రైతాంగం వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లాలుగా ఉన్నాయి. డిసెంబర్ 11న రైతుబంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసి నెల రోజులు గడిచిపోతున్న ఎకరం లోపు భూములు కలిగిన రైతులకు రైతుబంధు సాయం నిధులు పూర్తిగా జమకు నోచుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చేతిలో చిల్లిగవ్వలేక ఇక్కట్లకు గురవుతున్న రైతులకు రైతుబంధు నిధులను ఏ మేరకు వారి వారి ఖాతాలో జమ చేసి ఎలా అపన్న హస్తం అందిస్తారో వేచి చూడాల్సిందే.

## నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి





మర్రిగూడ, జనవరి 24

ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో సహస్ర వేదిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహావిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జాతికి స్ఫూర్తిదాయకమని నేటి యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సేవా సమితి సేవలను అభినందించారు. అదే విధంగా లెంకలపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం మేటి చందాపురం(ఇందుర్తి) గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ నూతన కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర ్భంగా గ్రామపంచాయతీ భవనానికి స్థలాన్ని ఇచ్చిన స్థల దాత ఉపేందర్‌రెడ్డిని ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సహస్ర వేదిక సేవా సమితి వ్యవస్థాపకులు కల్లెట్ల అరుణ్‌సాగర్, గ్రామ సర్పంచ్ గంట కవిత యాదయ్య, మేదరి యాదయ్య, వినోద్‌కుమార్, వెంకటేష్‌గౌడ్, ఐతరాజు రవికిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

చింతగూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా గ్రామ పంచాయతీ ఏర్పాటు



**హాలియా, ప్రభాతవార్త. జనవరి 24 :** గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం చింతగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి ఖమీ పథకం కింద 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని అయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామీణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 6 గ్యారెంటీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ కూరాకు లింగయ్య, డీఈ రామాంజనేయులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పీఅర్‌ఏఈ సాయి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నకిరేకంటి సైదులుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విధులను సక్రమంగా నిర్వహించాలి : మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ



**చండూరు, 24జనవరి, ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటి కార్యాలయంలో చైర్ పర్సన్ తోకల చంద్రకళ, మున్సిపల్ కమీషనర్ ఎస్ వెంకటమణి కరణ్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాల గురించి మాట్లాడారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఏవిధమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని , పారిశుధ్యనిర్వహణ సక్రమంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చివేసిన మున్సిపల్ షాపుల స్థానంలో ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపులను వారికి కేటాయించాలని అన్నారు. పలు అంశాలపై కౌన్సిల్ సభ్యులు ఆమోదించి తీర్మానించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ కోటి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మ గిరిధర్, కొన్రెడ్డి యాదయ్య, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, కోఆప్షన్ సభ్యులు సంకోజు దుర్గమ్మ, రావిరాల నగేష్, మహ్మద్ ముజహీద్, అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కార్యాలయ , వార్డు ఆఫీసర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించిన దేవాలయాల ప్రభుత్వ స్థపతి దామోదర చారి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

బీబీనగర్, జనవరి 24 ప్రభాతవార్త : బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను దేవాలయాల ప్రభుత్వ స్థపతి దామోదర చారి బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వాస్తు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భగవంతుని శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ జి.నరేందర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్, ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, డబ్బీకార్ రాజేశ్వర్, ఆర్గనైజర్ మదువు రాకేష్, అర్చకులు సముద్రాల శ్రీనాథాచార్యులు పాల్గొన్నారు.

## నెగ్గిన అవిశ్వాసం

### నూతన చైర్మన్‌గా కొత్త రఘుపతి



కోదాడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చిమిర్యాల నూతన అధ్యక్షునిగా కొత్త రఘుపతి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక చిమిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంకు పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం కోరగా బుధవారం నిర్వహించిన ఎన్నిక కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు కొత్త రఘుపతి నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పత్తిపాక రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్త రఘుపతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావులకు పాలకవర్గం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## చైతన్యవంతమైన ఆలోచనతో ఓటు హక్కు వినియోగించుకోవాలి

కోదాడ రూరల్, జనవరి 24 ప్రభాతవార్త




ప్రజాస్వామ్యంలో ఓటరు చైతన్యవంతమైన ఆలోచనతో ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యాన్ని పొందుతామని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం – ఓటు హక్కు ప్రాధాన్యత అనే అంశంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతీయ నాయకుల పోరాటాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలతో ఉన్నత స్థానాలకు ఎదగడానికి కృషి చేయాలన్నారు. కలలు కనండి సాకారం చేసుకోండి అనే అబ్దుల్ కలాం మాటలను ఆచరణలో పెడితే విజయం మీ సొంతం అవుతుందన్నారు. ఎన్నికల్లో అవినీతికి, బంధుప్రీతికి తావు లేకుండా నిజాయితీగా ఓటు వేసినప్పుడే మంచి పాలన, పాలకుడు వస్తాడన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే విషయంలో నిరక్షరాస్యులైన గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యపరచి నిజాయితీగా ఓటు వేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రచన అయిన యుపిఎస్‌సి సివిల్స్ ఎగ్జామ్ ఫైర్ మార్క్స్ హిం ఐఎఎస్ అనే పుస్తకాన్ని కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు అందజేశారు. ఆయనను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. నాగు, రిటైర్డ్ ఇంటర్ విద్యాధికారి రాజారాంసింగ్, నిర్మల, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సైదమ్మ, ఎస్ఎం రఫీ, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రకాష్, రిటైర్డ్ సైనిక అధికారి రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెగ్గిన అవిశ్వాసం..



– వైస్ చైర్మన్ పదవి కోల్పోయిన జక్కుల

– అవిశ్వాసానికి అనుకూలంగా ఓటువేసిన 22 మంది కౌన్సిలర్లు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై పెట్టిన అవిశ్వాసంలో 22 మంది కౌన్సిలర్లు అనుకూలంగా ఓటు వేయడంతో వైస్ చైర్మన్ పదవిని కోల్పోయారు. గత కొన్ని రోజులుగా మున్సిపల్ వైస్ చైర్మన్‌పై జరుగుతున్న అసమ్మతి రాజకీయాలతో మున్సిపాల్టీ అంతర్యుద్ధం బుధవారం ఓటింగ్‌తో పూర్తయింది. రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మున్సిపాల్టీలో నిర్వహించిన ఓటింగ్‌లో మొత్తం 28 మందికి గాను 24మంది హాజరుకాగా 22మంది అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తడంతో అవిశ్వాసం ఆమోదం తెలిపినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. తీర్మానం కాపీని జిల్లా కలెక్టర్‌కు పంపిస్తున్నట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. కౌన్సిలర్లలో గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లందరు వైస్ చైర్మన్ అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడం గమనార్హం.



వైస్ చైర్మన్ పదవికి పోటా పోటీ....

బుధవారం నిర్వహించిన వైస్ చైర్మన్ అవిశ్వాసం వల్ల ఖాళీ ఏర్పడిన పదవికి కాంగ్రెస్ పార్టీలోని కౌన్సిలర్ల మధ్య పదవి కొట్లాట పోటా పోటీ మొదలైంది. ప్రస్తుతం పార్టీలో కొనసాగుతున్న పాత కొత్త కౌన్సిలర్ల కలహం ఆ పార్టీలో చీలికకు కారణమయ్యే విధంగా మారుతుంది. పదవిని ఆశిస్తున్న కొంతమంది నాయకులు నువ్వా.. నేనా అన్న విధంగా వైస్ చైర్మన్ పదవికోసం పోటీపడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరిన కోతి సంపత్‌రెడ్డి, జక్కుల శంభయ్య లు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికోసం లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. విజయవాడలోజరిగిన కౌన్సిలర్ల క్యాంప్ రాజకీయం మతలబు వైస్ చైర్మన్ పదవి కోసమేఅనే గుసగుసలు పట్టణంలో గుప్పుమంటున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కౌన్సిలర్లకే వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని మొదటినుంచి పార్టీలో ఉన్న కొంతమంది కోరుతున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ వైస్ చైర్మన్‌గా ఎస్సీ వర్గానికి చెందిన తన కు ఇవ్వాలని మొదటినుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని, మున్సిపాలిటీలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అవకాశం ఉంది కాబట్టి పార్టీ తనకు ఒక అవకాశం ఇచ్చి నిజమైన కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు స్థానిక పార్టీ నాయకులను కోరుతున్నారు. ఒక జగడం ముగిసి పదవి ఖాళీ ఏర్పడగా తిరిగి మరొక జగడం మొదలై కాంగ్రెస్ పార్టీలో వైస్ చైర్మన్ పదవి అనేది తుఫాన్‌గా మారబోతుందా అని స్థానికులు పేర్కొంటున్నారు.

## కొలనుపాక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: మంత్రి కోమటిరెడ్డి





ఆలేరు ప్రభాతవార్త: చారిత్రక, పురాతన నేపథ్యం గల కొలనుపాక మేజర్ పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొలనుపాకలో రూ.17కోట్లతో చేపట్టనున్న వంతెన నిర్మాణం, ప్రధాన రహదారి వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. నిర్మాణ పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించామన్నారు. గ్రామ వీధులలో సీసీ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. అంతకు ముందు మంత్రి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎ.లక్ష్మీప్రసాద్, ఎంపీపీ గంధమల్ల అశోక్, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, గొట్టం విజయేంద్రరెడ్డి, కొండ్రాజు వెంకటేశ్వరరాజు, బండ వీరమల్లయ్య, ఆకుల సోమేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, యూత్ అధ్యక్షులు ఉట్కూరి సురేష్ గౌడ్, జహంగీర్, కర్రె అజయ్, పర్రె రమేష్, జూకంటి రమేష్, నవీన్, అంగిడి ఆంజనేయులు, అందె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మహబూబా దర్గా ఉత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన మహబూబా దర్గా

దర్గావద్ద భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు

పెన్‌పహాడ్, 24జనవరి, ప్రభాతవార్త: మండలంలోని ధూపహాడ్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మహబూబా సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుండి ఈ నెల 27 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గోపగాని చిన్న వెంకటేశం, ఆయన కుమారులు తెలిపారు. కాగా ఈ ఉత్సవాలకు గ్రామంతోపాటు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ,సమీప మండలాల భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. ఉర్సు సందర్భంగా పాలకీడు మండలం జాన్‌పహాడ్ దర్గానుండి పవిత్ర గంధం నేటి రాత్రి నిర్వాహకుల ఇంటికి చేరుకుంటుంది. ఈ నెల 26న ఊరేగింపుగా బాజా భజం నడుమ గ్రామంలో పుర వీధులగుండా మహబూబా దర్గావద్దకు నిర్వాహకులు చేరుస్తారు. దీంతో పవిత్ర గంధాన్ని అందుకోవడం కోసం భక్తులు తండోపతండాలుగా తరలి వస్తారు. అంతేకాకుండా దర్గా సమీపంలోని గ్రామాలైన గిరిజన తండాలకు చెందిన భక్తులు తమ ఆరాధ్య దైవంగా కొలిచే మహబూబా సుభాని దర్గా వద్ద మొక్కులు చెల్లించుకుని భక్తి శ్రద్ధలతో పవిత్ర గంధాన్ని అందుకుని విందులను ఆరగిస్తారు. దర్గావద్ద వెలసిన నాగేంద్రుని పుట్ట వద్ద కూడా మహిళలు భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహిస్తారు. దర్గావద్దకు విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు గోపగాని చిన్న వెంకటేశం, గోపగాని హుస్సేన్, గోపగాని గురవయ్య, గోపగాని సైదులు, గోపగాని లక్ష్మీనారాయణ ,గోపగాని సందీప్‌లు అన్నిరకాల సౌకర్యాలు కల్పించారు. ఈ దర్గావద్దకు ప్రజా ప్రతినిధులు, నాయకులు విచ్చేయనున్నారు.

# ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 24 (ప్రభాతవార్త)*

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో బుధవారం హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, కార్యదర్శి టి.సాగర్‌లు నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టు పరిధిలో నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో వరి పంటలు సాగు చేశారని, సాగునీరు విడుదల అవుతుందని ఆశతో కొందరు బోర్లు, బావుల కింద మరికొందరు పంటలు సాగు చేశారని మంత్రికి వివరించారు. సాగర్ ప్రాజెక్ట్ నుండి 15 టిఎంసిలు నీటిని వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, పది రోజుల పాటు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని పంట పొలాలకు నీటిని విడుదల చేయాలని కోరారు.



స్పందించిన మంత్రి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. వారి వెంట సంఘం సహాయ కార్యదర్శి శోభన్, బసవయ్యలున్నారు.

---

# టిఎస్‌యుటిఎఫ్ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ,జనవరి 24 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఈనెల 28న నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర సామాజిక మాధ్యమ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి, జిల్లాకార్యదర్శి అడావత్ శ్రీనునాయక్‌లు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పట్ల సమావేశంలో తీర్మానాలు, ఐక్యకార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్వాయి శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాలు, సంఘం సీనియర్ నాయకులు వెంకటయ్య, శ్రీశైలం, ప్రశాంతి, ఎం.హరిణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని బుధవారం పట్టణ టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు వేదశ్రీ అధ్యక్షతన మండల ప్రాథమిక పాఠశాల షాబునగర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి నాగమణి,పట్టణ ప్రధానకార్యదర్శి కట్ల మధుసూదన్, ఉపాధ్యక్షులు సాజిద్‌అలీ, ఉమాశంకర్, సారయ్య, జానకమ్మ, హరి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

---

# వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

## -ట్రాయ్‌కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర్‌రావు

*మిర్యాలగూడ, జనవరి 24 (ప్రభాతవార్త)*

టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా షేర్ ఆర్గనైజేషన్ పనిచేస్తున్నట్లు భారత టెలికాం ప్రాధికార సంస్థ (ట్రాయ్),కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర్‌రావు అన్నారు. బిఎస్ఎన్ఎల్ అధ్వర్యంలో బుధవారం మండల మహిళా సమైక్యకేంద్రంలో షేర్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ టెలికాం వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యూలేటర్ అథారిటీ ఆఫ్ ఇండియా యాక్ట్ 1997 తీసుకొచ్చారని, టెలికాం సేవల్లో భారతదేశం రెండవ స్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఏడు లక్షల గ్రామాలలో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకరానున్నట్లు పేర్కొన్నారు. టెలికాం సేవలలో ఇబ్బందుల సమస్యలతో పాటు అనవసరపు ప్రకటనలపై ఎవరికి ఫిర్యాదు చేయాలన్న దానిపై





అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిపిఎం డిఎస్ బెనర్జీ, ఎపిఎంలు కృష్ణమూర్తి,శేషన్న, ఎంఎస్ అధ్యక్షురాలు సైదమ్మ,సిసిలు హైమావతి, అన్నపూర్ణ, వినీల, పిచ్చమ్మ, నాగేంద్రమ్మ, రాజేష్‌తో పాటు రాణి, శైలజా, మండల సమైక్య కార్యవర్గ సభ్యులు, ఎస్‌విఓఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

---

# సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

*మిర్యాలగూడ,జనవరి 24 (ప్రభాతవార్త)*

మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించకుండా సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు సమస్యలను అధికారుల దృష్టికొచ్చారు. ప్రధానంగా డంపింగ్ సమస్య తీవ్రంగా ఉందని, దానితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తొలగించాలని కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. అభివృద్ధి పనుల్లో వివక్ష చూపారని, చేసిన పనుల్లో నాణ్యత లేదని, దానిపై విచారణ జరిపించాలని కోరారు. అదే విధంగా పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, లోవోల్టేజి సమస్య కూడా ఉందని, వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్‌లు మాట్లాడుతూ ప్రధాన సమస్యలతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుద్యం అస్తవ్యస్తంగా ఉందని, దానిని వెంటనే మెరుగుపర్చాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాలని కోరారు. రాబోయే వేసవికాలంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీళ్లను శుద్ధి చేసి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని కోరారు. అభివృద్ధి పనులు మంజూరు విషయంలో వివక్షత లేకుండా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించాలన్నారు. అనంతరం కౌన్సిలర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్లు వంగాల నిరంజన్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, కొమ్ము శ్రీనివాస్, జానీ, రామకృష్ణ, దేశిడి శేఖర్‌రెడ్డి, ఘని, జావీద్ ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

# మిర్యాలగూడ వార్త



# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి ఎంవిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

*మిర్యాలగూడ, జనవరి 24 (ప్రభాతవార్త)*



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలని మిర్యాలగూడ ఎంవిఐ శీలం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసి డిపోలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ 18ఏళ్ల లోపు వారికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసి డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్,సిఐ సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 24 (ప్రభాతవార్త)*



వేసవిలో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని మిషన్ భగీరథప్లాంట్‌ను జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో పలు వార్డులు, గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ వంశీక్రిష్ణ, పాపారావు, డిఈఇ సంపత్‌కుమార్, అన్వర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలం సోమారం గ్రామంలో బుధవారం గొర్రెల మందపై వీధి కుక్కల దాడి చేయడంతో లక్ష రూపాయల విలువైన గొర్రెలు మృతి చెందాయి. రైతు పుప్పాల బాలనర్సయ్యకు చెందిన జీవాల మందపైన వీధి కుక్కలు గుంపు ఆకస్మిక దాడితో 8 గొర్రెలు మృతి చెందినట్లు ఆయన చెప్పారు. బాధిత రైతును ఆదుకోవాలని పలువురు కోరారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

## ...తహసీల్దార్ గాజుల ప్రమీల



తిరుమలగిరి,24జనవరి,ప్రభాతవార్త: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలందించేందుకు రేషన్ డీలర్లు పారదర్శకంగా పని చేయాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను సమయపాలన పాటించి నిర్వహించాలని, వినియోగదారులందరూ విధిగా బయోమెట్రిక్ చేయించుకోవాలని , బినామీలతో షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీలవారిగా రేషన్ షాపుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందన్నారు.పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి:నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ఓటర్లందరూ విధిగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ,తత్సమాన పరీక్షలు ఉత్తీర్ణులైనవారు వచ్చే నెల 6లోగా ఫారం 18 ద్వారా అవసరమైన ధ్రువ పత్రాల నకళ్లతో ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఏఆర్ఐ వంగూరి యూనిస్, తదితరులు ఉన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడి కానిస్టేబుల్ మృతి



పెన్‌పహాడ్,24జనవరి,ప్రభాతవార్త: కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురైై ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.ఎస్ఐ నర్సింగుల వెంకన్న గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అర్వురి సైదులు(41) సూర్యాపేటలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ , కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని అంజనాపురి కాలనీలో నివాసముంటున్నారు. ఇటీవల భార్య భర్తల మధ్య తగాదా చోటు చేసుకోవడంతో భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్థాపం చెంది మంగళవారం అర్ధరాత్రి తన తండ్రి జానకిరాములుకు ఫోన్ ద్వారా తన వ్యవసాయ బావివద్ద ఉన్న వేప చెట్టుకు ఉరి వేసుకుని చనిపోతున్నానని సమాచారం అందించగా, జానకి రాములు మరో వ్యక్తితో కలిసి వ్యవసాయ బావి వద్దకు చేరుకుని చూసేసరికి ,తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో చీరతో వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.బ్రతికే ఉన్నాడేమోనని చెట్టునుండి కిందకు దింపి చూడగా, అప్పటికే మృతి చెందినట్లు, మృతుడి తండ్రి జానకి రాములు తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడికి తల్లిదండ్రులతో పాటు భార్య, ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న కుమార్తె, బిటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న కుమారుడు ఉన్నారని ఎస్ఐ తెలిపారు.

# సూర్యాపేట వార్త

## నేడు జరిగే ఓటర్ దినోత్సవ ర్యాలీ జయప్రదం చేయండి

### - ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 24 ప్రభాతవార్త: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనవరి 25, గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో ఓటు ఆవశ్యకతను తెలియజేస్తూ నిర్వహించే అవగాహన ర్యాలీని జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించే ఈ ర్యాలీలో హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నాయకులు, విద్యార్థులు, రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తిరుమలగిరి,24జనవరి,ప్రభాతవార్త: మండలంలోని కందసాగర్ గ్రామానికి చెందిన బాదనబోయిన రోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో , వారి కుటుంబాన్ని బుధవారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొండ భాస్కర్ , వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్యతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి దశదిన ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయంతోపాటు 50కెజిల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో అవిరెండ్ల నాగయ్య,తదితరులు ఉన్నారు.

## పశు సంపదను సంరక్షించుకోవాలి



తిరుమలగిరి,24జనవరి,ప్రభాతవార్త: వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులు అదనపు ఆదాయం పొందేందుకు పశువులను రోగాలబారినుండి రక్షించుకోవాలని మండల పశువైద్య అధికారిణి డాక్టర్ సంకరమద్ది శశికళారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో గోపాలమిత్ర సౌజన్యంతో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరాన్ని ఆమె స్థానిక సర్పంచ్ నామా రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పశుసంపద రోగాలబారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఇంట్లోనే పెంపుడు కుక్కలకు యాంటీ రెబీస్ ఇంజక్షన్ ఉచితంగా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరంలో ఎదకురాని 51 గేదెలకు చికిత్స చేయడంతోపాటు 18 దూడలకు నట్టల నివారణ మందులను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొనకంచి శ్రీనివాస్,సూపర్వైజర్ ఎం.శివారెడ్డి, డిఎల్‌డిఏ కార్యనిర్వహణాధికారి పాశం శ్రీనివాస్‌రెడ్డి,గోపాల మిత్రులు అశోక్, శ్రీనివాస్, అమర్ సింగ్, ప్రభాకర్, రాంబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపిలకు పారా మెడికల్ శిక్షణ తరగతులు నిర్వహించాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 24 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్ఎంపి, పిఎంపిలకు పారా మెడికల్ శిక్షణ తరగతులు నిర్వహించాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ కోరారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో నేరేడుచర్ల, పాలకీడు మండలాల ఆర్ఎంపి, పిఎంపిల సర్వసభ్య సమావేశంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మండల అధ్యక్షుడు సిహెచ్.ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ద్వారా రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపిలకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి, పిఎంపీ గ్రామీణ వైద్యులు ఆర్ఎంపిల వ్యవస్థకు న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఆర్ఎంపి, పిఎంపిలు ఐకమత్యంతో సంఘ పటిష్టతకు కృషి చేయాలని, కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ సమావేశంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి భుజంగరావు, ఆర్ఎంపి, పిఎంపి సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుణగంటి వెంకన్న, జిల్లా ఆర్ఎంపి క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఎస్.పి.వెంకటప్పయ్య, జిల్లా ఆర్ఎంపి సంఘ ఉపాధ్యక్షులు, హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, ఆర్ఎంపి సంఘం నేరేడుచర్ల, పాలకీడు మండలాల కన్వీనర్లు కస్తాల వెంకన్న, పాలకవీడు మండల అధ్యక్షులు మల్యాల పిచ్చయ్య నేరేడుచర్ల మండల కార్యదర్శి బచ్చలకూరి సైదులు, పాలకవీడు కార్యదర్శి కొలిపాక జానయ్య, రెండు మండలాలపరిధిలోని ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూర్ ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ కార్యాలయం మోత్కూర్ నందు తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి 2024 క్యాలెండర్ ఆవిష్కరణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.మనోహర్ రెడ్డి, ఏఈఆర్‌డబ్ల్యూఎస్ సిహెచ్.వెంకటేశ్వర్లు, మండల పరిషత్ పర్యవేక్షకులు పి.యాదవ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎస్.రామ్‌రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

మఠంపల్లి జనవరి 24 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి ముడావత్ పార్వతి, ఎంఈవో శత్రునాయక్, ఎంపిడివో జానకిరాములు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీ జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని, దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపట్ల ప్రతి ఒక్కరు వారికి అండగా ఉండా లని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేయాలని, విద్య, ఆరోగ్యం, పోషకాహారం బాలికలకు అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు పాఠశాలల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 24 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి బాలికలే రేపటి సమ సమాజ నిర్మాతలు

నూతనకల్,24జనవరి,ప్రభాతవార్త: నేటి బాలికలే రేపటి సమసమాజ నిర్మాతలు అని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలను కాపాడుకుంటేనే రేపటి సమాజ పురోభివృద్ధికి తోడ్పడి , వారు సమ సమాజ నిర్మాతలు అవుతారని అన్నారు. ఇప్పటికే అనేక ఉన్నత సామాజిక వర్గ ప్రజలు బాలికలను విస్మరించడంతో పురుషులకు వివాహ సమయంలో స్త్రీల కొరత ఏర్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని,లేనట్లయితే సమాజ మనుగడ ఆగిపోతుందని, బాలికలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,చిన్నారులు , తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు



**గుండాల (ప్రభాతవార్త):** మండల డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు మండల పరిధిలో కూల్ డ్రింక్స్ బాటిల్‌పై మెయింటెనెన్స్ చార్జెస్ చేస్తున్నారని స్థానిక తహసిల్దార్‌కు వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమిడేల్లి పరశురాములు అధ్యక్షులు మాట్లాడుతూ.. మండల పరిధిలో పలు గ్రామాలలో ఉండే కిరాణా షాపుల్లో కూల్ డ్రింక్ షాప్‌ల్లో కూల్ డ్రింక్స్ పైన మెయింటెనెన్స్ ఛార్జ్ వేయడం జరుగుతుందని, ఇదేమిటని పలువురు వినియోగదారులు ప్రశ్నిస్తే మాకు కరెంట్ బిల్ ఎక్కువ వస్తున్నందున ఒక బాటిల్‌పై రూ.5 తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం వస్తువు పైన ఉన్న ఎంఆర్‌పి ధరను మాత్రమే తీసుకోవాల్సి ఉండగా కొంతమంది వ్యాపారులు ఎంఆర్పి రేటును అధిగమించి వినియోగదారులకు కుచ్చు టోపీ పెడుతున్నారని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. షాప్ యజమానులపై తక్షణమే చర్యలు తీసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి నాగేశ్వర్, ముఖ్య సలహాదారులు ఊర సారయ్య, శివరాత్రి మత్స్యగిరి, కూరేళ్ల రాజశేఖర్, వడకాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**వలిగొండ (ప్రభాతవార్త):** తెలంగాణ పల్లెలు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి నిధులతో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా జాలు కాలువ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రారంభోత్సవం చేయడం ఇదే మొదటి సారి అని, మండలంలోని అన్ని గ్రామాలకు కావలసిన మౌళిక వసతులు గుర్తించి ఆరాతీసి సమస్యలు గుర్తించి, తీర్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని, భునాదిగాని, ధర్మారెడ్డి, పిలాయపల్లి కాల్వల పునరుద్దరణకు, రోడ్ల నిర్మాణానికి, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుతో మాట్లాడడం జరిగిందని, ప్రజల అవసరాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడి మీ బిడ్డగా పని చేస్తానని అన్నారు. త్వరలోనే పోచంపల్లి నుండి గోకారం చౌటుప్పల్ రోడ్డును డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాల నర్సింహా, సర్పంచ్‌లు ఉలిపే మల్లేశం, మద్దెల సందీప్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి, పీఆర్‌ఏఈ సుగుణాకర్ రావు, పాల్గొన్నారు.

# జాలలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**రాజాపేట (ప్రభాతవార్త):** జాల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని, గ్రామీణ ప్రాంతాలలో ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా లక్ష్మాపూర్‌లోని ఆర్‌వీఎం చారిటబుల్ ట్రస్ట్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా 331 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్నవారికి పై దవాఖానకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధమల నర్సింహులు, మార్కెటింగ్ మేనేజర్ మంచి గళ్ళ లక్ష్మణ్, కనకయ్య, సంతోష్ కుమార్, వైద్యులు, రుక్మిణి, హన్సి, జాస్మిన్, శ్రీ రమ్య, వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాపేటలో సంకల్ప్ వికసిత యాత్ర

**రాజాపేట (ప్రభాతవార్త):**



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన సంకల్పం వికసిత భారతం యాత్రలో భాగంగా బుధవారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో గ్రామ సర్పంచి గాడిపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పతకాల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి లబ్ధి చేరే విధంగా ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు కటకం నగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మా సంకల్పం వికసిత్ భారత్ రేణికుంట గ్రామంలో ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జ్ ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బొడ్డుల మౌనిక, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు డ్రోన్ వినియోగం చూపించడం, క్యాలెండర్ రిలీజ్ చేశారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి: ఎంఏఓ

**ఆలేరు (ప్రభాతవార్త):**



నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆలేరు మండల వ్యవసాయ అధికారి దీప్తి అన్నారు. బుధవారం ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొలనుపాకలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంను తనిఖీ చేసి ఎరువుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి గోడౌన్‌లో గల ఎరువుల స్టాక్‌ని తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ నిర్వహకులు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)**



హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు హైద్రాబాద్‌కు చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ కాకర్ల వెంకయ్య కంప్యూటర్‌ను బహుకరించారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పోటు వెంకటేశ్వరరావు ద్వారా కంప్యూటర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయవాణికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయవాణి మాట్లాడుతూ పాఠశాలకు కంప్యూటర్‌ను బహుకరించి పేద విద్యార్థుల చదువులకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దాతల ఆర్థిక సహకారంతో పాఠశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతరాజు శ్రీని వాస్, కొండా వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, విజయలక్ష్మి, దీనారాణి, ఆస్మా, శైలజ, శేషగిరి, అన్వేష్, వసంతరావు, జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్, మున్నీ, నాగేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు

**మోటకొండూర్ (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు బుధవారం అనేమియా ముక్త ఎతలంగాణ ప్రోగ్రాం ఆర్‌బిఎస్‌కే ఆలేరు ఎటి ఆధ్వర్యంలో డాక్టర్ జయంత్, డాక్టర్ అనూష, మండల వైద్యాధికారి విజయ్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించారు. అందులో 16 మంది విద్యార్థులకు చికిత్స అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆహారం వ్యక్తిగత పరిశుభ్రత పోషణ గురించి ఆరోగ్య విద్య బోధించారు. రక్తహీనత నివారణకు ప్రతిరోజు ఆకుకూరలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే, ఏఎన్ఎం ప్రమీల, ఫార్మసిస్ట్ అశోక్, ఏఎన్ఎం ధనమ్మ, ఆశాజ్యోతి, పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండలం సర్వసభ్య సమావేశం

**ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):** ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా జరిగింది. ఎన్ఆర్ఈజీఎస్, సిడిపి, 15 ఫైనాన్స్ నిధులతో గ్రామాల్లో తాము పలు అభివృద్ధి పనులు చేపట్టామని ఎంబిలు పూర్తయిన ఇప్పటివరకు బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, కానీ ఈనెల చివరితో తమ పదవీకాలం ముగుస్తున్నందున పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరగా ఇప్పించాలని వారు అధికారులను కోరారు. మండలంలో మహిళా సంఘాలు తీసుకునే రుణాలకు లక్షకు రూ.300 చొప్పున వివోఏలు కమీషన్లు తీసుకుంటున్నారని ఆత్మకూరు ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత సమావేశంలో ఆరోపించారు. తమ దృష్టికి రాలేదని ఏపీఎం పకీరయ్య చెప్పారు. ఈనెల చివరికి సర్పంచుల పదవీకాలం పూర్తి కానుండటంతో ఎంపీపీ తొండ మంగమ్మ, జెడ్పిటిసి సభ్యుడు కే.నరేందర్ గుప్తా మండలంలోని సర్పంచులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఎంపీడీఓ నిరంజన్ వలి, డిటి షఫీయుద్దీన్, ఎంపీఓ పద్మావతి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 ప్రభాతవార్త

ఆటో కార్మికులందరికీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బిఆర్‌ఎస్‌కెవి ఆటో కార్మికులు యరగాని నాగన్నగౌడ్ సమక్షంలో ఆ కార్మికసంఘానికి రాజీనామా చేసి ఐఎన్‌టియుసి సంఘంలో చేరారు. యూనియన్‌లో చేరిన వారికిపార్టీ కండువా కప్పి ఆయన ఐఎన్‌టియుసిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్‌ప్రయా ణం పథకం వలన నష్టపోతున్న ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పేద ఆటో కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందిస్తామని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జివో



106ను వెంటనే రద్దు చేయాలని డిమా ఒడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు, చింతకాయల రాము, జాన య్య, వల్లపుదాసు రాజు, బైరు సతీష్, చింతకాయల శివాజీ, కేశరాజు గోపి, లక్ష్మయ్య, పవన్, సాయి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 26న జరిగే సిపిఎం బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 24 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా జనవరి 26న హుజూర్‌నగర్ మండలకేంద్రంలో జరిగే బైక్ ర్యాలీని జయ ప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారకభవనంలో జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించడం వలన దేశంలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికవర్గాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టా లను 4 లేబర్‌కోడ్‌లుగా కుదించడం అన్యాయమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 26న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల వెంకటచంద్ర, చింతకుంట్ల వీరయ్య, చందాల భిక్షం, ఖాసిం, వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని వాసవి, వనితా లెజెండ్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇద్దరు విద్యార్థుల చదువు నిమిత్తం రూ.50వేలు అందజేసినట్లు 4వ వార్డ్ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్మన సుజాత నాగేశ్వరరావుల అల్లుడు జర్మనీవాస్తవ్యులు అనుమాల ఆదిత్య, ఉపేందర్ రావు దంపతుల సహకారంతో పట్టణంలో 9వ తరగతి చదువుతున్న కొత్త చైతన్య, 8వ తరగతి చదువుతున్న తనూజ్ అను విద్యార్థుల చదువు నిమిత్తం రూ.50వేలు అందజేయడంతోపాటు భవిష్యత్‌లో వారి ఉన్నత చదువులు పూర్తి అయ్యేంత వరకు ఆర్థికంగా సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు బచ్చు రామారావు, తమ్మన సుజాత, కార్యదర్శి ఉప్పలంచు సతీష్, కోశాధికారి స్వామి, గోపి, వనితాక్లబ్



అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, సోమిశెట్టి స్రవంతి, వంగవీటి లోకేష్, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, సుభానీ, చిరంజీవి, ఉప్పల రఘురామ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 ప్రభాతవార్త

ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే సుధాకర్ కోఆపరేటివ్ అర్బన్ బా ్యంక్ ప్రధాన లక్ష్యమని సుధాబా ్యంక్ చైర్మన్ మీలా మహదేవ్, ఎండి.పెద్దిరెడ్డి గణేష్‌లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని సుధాబ్యాంక్ ఆవరణలో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లా డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 6శాఖలు కలిగి గత 24 సంవత్సరాలుగా అన్ని బ్యాంక్‌లకంటే దీటుగా ఖాతాదారులకు సుధాబ్యాంక్ సేవలందిస్తుందన్నారు. రి జర్వ్ బ్యాంక్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉన్న బ్యాంక్ అని అన్నారు. రాబోయే రోజుల్లో బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో బ్యాంక్ వైస్




చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్, జిల్లా ఆర్యవైశ్యసంఘ అధ్యక్షులు మాశెట్టి అనంత రా ములు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలిశెట్టి నర్సింహారావు, గజ ్జ ప్రభాకర్‌రావు, పారువల్లి చం ద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతమ్మ కళ్యాణం

మోతె,24జనవరి,(ప్రభాతవార్త):

తిరుపతమ్మ స్వాముల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం పూజారుల వేద మంత్రాల మధ్య తిరుపతమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కె.ఆదినారాయణ స్వామి దంపతులు తిరుపతమ్మ కళ్యాణం వద్ద ఆసీనులుకాగా, పూజారులు వేదమంత్రాల మధ్య ఘనంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. తిరుపతమ్మ కళ్యాణమహోత్సవంలో మండల ంలోని తిరుపతమ్మ స్వాములు,పెద్ద సంఖ్యలో పాల్గొని,స్వాములు తిరుపతమ్మ ఆటపాటలతోభక్తులను ఆకట్టుకున్నారు.






# శేఖర్ కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 24 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఒంగోజు శేఖర్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందగా బిఆర్‌ఎస్ పార్టీనుంచి వచ్చిన ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును బుధవారం ఆయన కుటుంబసభ్యులకు మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తూరు సైదులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో మిర్యాలగూడ- కోదాడ ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థంభానికి విద్యుత్ సరఫరా కావడంతో రోడ్డు దాటుతున్న సమయంలో స్థంభానికి తగిలి మృతి చెందిన శేఖర్‌కి బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో పార్టీ విడుదల చేసిన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును శేఖర్ తల్లి అరుణకు అందజేసినట్లు తెలిపారు. ఇటీవల డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి సొంతంగా రూ.2లక్షల ఆర్థిక సహాయం చేసి అరుణ పేరుమీద పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేయించినట్లు తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జనవరి 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీగణపతిస్వామివారి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సువర్ణకాలనీలో వెంచేసియున్న శ్రీగణపతి సా ్వమివారి ఆలయంలో గణపతిసా ్వమివారికి ప్రీతిపాత్రమైన బుధవారం సందర్భంగా సహ స్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు అ త్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర ్మ, భానుకిరణ్‌శర్మ, లీలాకృష్ణశ్రీనివాస భరణి శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ అండర్ -19 ఛాంపియన్‌షిప్ కోసం రాముడు ఎంపిక

చింతలపాలెం జనవరి 24 ప్రభాతవార్త

జై హనుమాన్ స్పోర్ట్స్‌క్లబ్ మల్లారెడ్డిగూడెం నుంచి మాలావత్ రాముడు జాతీయస్థాయి కబడ్డీ పోటీలు కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లాలో ఈనెల 24నుంచి 27వరకు జరగబోయే ఎస్‌జిఎఫ్ఐ అండర్ -19 బాయ్స్ జాతీయస్థాయికి తెలంగాణ జట్టుకు ఎంపిక అయినందుకు గ్రామస్తులు, హనుమాన్ స్పోర్ట్స్ బ్యాచ్ అభినంద నలు తెలిపారు. ఇంకా మంచి ఆటలు ఆడి ఉన్నత స్థాయికి ఎదగాలని జై హనుమాన్ స్పోర్ట్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి అన్నారు. అదేవిధంగా ఇప్పటి వరకు జాతీయస్థాయికి 20మంది, రాష్ట్రస్థాయికి 30మంది జై హనుమాన్ స్పోర్ట్స్‌క్లబ్ దా ్వరా ఉన్నతస్థాయిలో ఆటలకు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. రాబోయేరోజుల్లో క్రీడలలో బాగా రాణించే వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాలనుండి యువతను క్రీడాకారులుగా తయారుచేస్తామని అన్నారు.



## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం, ప్రభాతవార్త :



తెలంగాణ వడ్డెర సంఘం సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నియామకపత్రం అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ .. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో వడ్డెర జాతిని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర సంఘం అభివృద్ధికి నిస్వార్థంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తారి గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆలకుంట్ల ఉపేందర్, శివరాత్రి రాంబాబు, సైదులు, నవీన్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న అనురాధ

తుంగతుర్తి, జనవరి 24:



గాంధీభవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యరాలు సునీత ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర మహిళ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఎమ్మెల్సీలుగా ఎన్నుకోబడిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, బలూ మ్రి వెంకట్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఉదయశ్రీ, మండల ప్రెసిడెంట్ శోభరాణి, ఎల్లు స్వప్న, పులి సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బాలికల దినోత్సవం

శాలిగౌరారం 24 ప్రభాతవార్త



జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బాలికలకు జాతీయ బాలిక దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, భవాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ బాలిక దినోత్సవం ద్వారా ప్రతి ఆడపిల్లకు సమానత్వ గౌరవం అనే సూత్రాలను హైలెట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సంవత్సరం జనవరి 24న బాలికల సాధికారిక సందేశాన్ని వ్యాప్తి చేయడానికి దేశవ్యాప్తంగా అవగాహన ప్రచారాలు నిర్వహించబడుతాయని అన్నారు. బేటి బచావో, బేటి పడావోతో సహా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ ప్రచారాలు, కార్యక్రమాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జానయ్య, ఉపాధ్యాయులు కాజా, అబ్దుల్ సలాం, రాజాలు, వెంకటమ్మ, నాగలక్ష్మి, ఉమారాణి, సువర్ణతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నాగారం, ప్రభాతవార్త:

క్రీడలు స్నేహభావన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు. నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించి జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. ఆటలో గెలుపోవటములను సమానంగా స్వీకరించి స్నేహభావంతో మెలగాలని అన్నారు. ఈ సందర్భంగా కబడ్డీచ వాలీబాల్, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు షిల్డ్, నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఏరాల



సోమయ్య, తాడోజు శ్రీకాంత్ రాజ్, టెక్నో డిడ్ ఐటీ సర్వీస్ చైర్మన్ వంగూరి దామోదర్, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, తోడుసు లింగయ్య, గంగి బిక్షం, గంగి అవిలయ్య, పేరాల యాదగిరి, సుధాకర్, బొట్టు సురేష్, యల బాబు, సందీప్, గణేష్, ఎల్లయ్య, నాగార్జున, మహేష్, కిరణ్, అనిల్, నరేష్, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన కమిటీ ఎన్నిక

మోత్కూర్ ప్రభాతవార్త:



టీఎస్ యుటిఎఫ్ మోత్కూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సంఘ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన మండల మహాసభలో మండల శాఖ అధ్యక్షునిగా బందారపు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఏ.సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు అక్కెనపల్లి వెంకటాచారి తెలిపారు.

## కర్పూరి ఠాకూర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:

స్వాతంత్ర సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఠాకూర్ శత జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగిండ మత్స్యగిరి, నాయకులు, చిలుకమర్రి బాబు చారి, కురిమిళ్ల నరేష్, రెవెళ్లి రవి ప్రసాద్, పల్లెపంగ నర్సింహ్మా, వై.ముత్తయ్య, యాకుబ్, సలీమ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

మోత్కూర్ ప్రభాతవార్త:

గత ఎనిమిది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులను వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు కోరారు. బుధవారం మోత్కూర్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టు కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినేపల్లి వెంకటాచారి, జిల్లా కార్యదర్శి కే.మమత, జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ టీ.ఉప్పలయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బంధారపు దుర్గాప్రసాద్, ఎ.సత్తయ్య, కోశాధికారి డి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు డి.సోమేశ్వర్, ఎం.లింగమల్లు, సుబ్రహ్మణ్య శర్మ, సూరోజు భాస్కరాచారి, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పలు అంశాలపై బాలికలకు అవగాహన

అడ్డగూడూరు, ప్రభాతవార్త:

జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి కేజీవీబీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపైన అవగాహన కల్పించారు. కంచనపల్లి కేజీవీబీ విద్యార్థులు బాలికలపైన లైంగిక అత్యాచారాల అనే అంశంపైన స్కిట్‌ను ప్రదర్శించి ద్వితీయ బహుమతి గెలుపొందారు.



## కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశానికి హాజరుకావాలి

కొండమల్లేపల్లి 24 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండల పరిధిలోని బిఎల్‌ఏలు, బూత్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పిసిసి సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిపి మరి యు ఎంపిటిసిలు, పిఏసిఎస్ చైర్మెన్, డైరెక్టర్లు, మాజీ ప్ర జాప్ర తినిధులు, సీనియర్ నాయకులు అం దరూ 25వ తేదిన గురువారం నాడు కార్య కర్తల ఒదరూ ఎల్‌బి స్టేడి యంకు మధ్యాహ్నం 2 గంటలకు చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉ ట్కూరి వేమన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సభను ఉద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. విశిష్టఅతిథిగా ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి హాజరవుతారని అందరూ విధిగా హాజరుకావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నబోయిన లింగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, వల్లంబట్ల రవీందర్, గూడపు పాండు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఆడపిల్లల హక్కు...వారిని చదివించడం మన బాధ్యత

నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త

ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమైనదని, వారికి మెరుగైన విద్య అనే హక్కును దక్కేలా చేసి వారి గౌరవాన్ని కాపాడాలని కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రిన్సిపల్ డా॥ మహేశ్ అన్నారు.ప్రపంచ విద్య దినోత్సవం మరియు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆ విభాగం వారు మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో "శాశ్వత శాంతి కోసం అభ్యాసం" అనేఅంశం పై అవగాహన ప్రచారంలో భాగంగా గ్రామ పెద్దలు, గ్రామ స్తులు మరియు విద్యార్థుల ఎదుట డా॥రాధిక మిత్ర, ఇంటర్న్ విద్యార్థులు నాటక ప్రదర్శన నిర్వహించారు.నాటకం ద్వారా ఆడపిల్లలకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్య వారి యొక్క హక్కు అని అవగాహన కల్పించారు.విద్య పొందడానికి, ఆడపిల్లల సంరక్షణకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందుబాటులో ఉన్న వివిధ పథకాలు మరియు సౌకర్యాలను తెలియజేసి ప్రోత్సహించారు.అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు తదితర వస్తువులను అందజేశారు. కామినేని వైద్యులు ఇచ్చిన ప్రోత్సాహం మరియు అవగాహన పట్ల పాఠశాల యాజమాన్యం మరియు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం

-రుద్రమదేవి నరేంద్రప్రసాద్

చింతపల్లి ప్రభాతవార్త:



కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తూ బదిలీపై వెళుతున్న డాక్టర్ ఆడపాల వాణికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ హాజరై, మాట్లాడుతూ.. ఉత్తమ విద్యాబోధనను అందించడంలో మంచి కృషి చేశారన్నారు. కుర్మేడు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడుతూ, పాఠశాల అభివృద్ధి పథంలో నడవడానికి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగటంలో మేడం వాణి కృషి ఫలితమేనన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎంపీటీసీ శ్వేత శ్రీశైలం, దండి నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభను చాటాలి

నడిగూడెం, జనవరి 24 ప్రభాతవార్త



జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రథమ, ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు. రణబోతు గణేష్‌రెడ్డి, షాహిద్అలీలు మండల స్థాయిలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభను చాటి జిల్లా స్థాయి టెస్ట్‌కు ఎంపిక కావడంతో బుధవారం విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు శౌరి అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమావతి, ప్రకాష్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, అక్షపతి, షాకీర్, నర్సింహరెడ్డి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి అభ్యర్థిగా పురం సంతోష్ కుమార్ నియామకం

నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త



జై స్వరాజ్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థిగా మండలానికి చెందిన పురం సంతోష్‌కుమార్‌ను నియమిస్తూ బుధవారం హైద్రాబాదులో జై స్వరాజ్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధినేత కాసాని శ్రీనివాస్ రావు నియామక పత్రాలను అందజేశారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ ఆయన సంతోష్‌కుమార్‌కు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం భువనగిరి పార్లమెంటు సభ్యులుగా నియమిస్తూ, తెలంగాణలో మొత్తం 17 లోక్ సభ , ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తున్నామని మీడియాముఖ ంగా తెలిపారు.భువనగిరి ఎంపీగా పురం సంతోష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తనకు ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పిన పార్టీ అధినేత కాసాని శ్రీనివాస్ రావు గౌడ్‌కు మరియు ఇతర పార్టీ జాతీయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన టెక్నాలజీతో భక్తిని చాటుకున్న యువత

నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త



అంతారామమయంగా ప్రజ్వరిల్లుతున్న అరుణంలో గ్రామీణ యువత వినూత్న రీతిలో తమ భక్తిని చాటుకోడానికి నూతన టెక్నాలజీని ఉపయోగించారు.మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో కార్తీక్ అనే యువకుడు డ్రోన్‌పై శ్రీ రామలల్లా జెండాను ఏర్పాటు చేసి గాలిలో ఎగిరేలా చేసి అక్కడి దేవాలయంపై జెండాను ఎగురవేశారు. ఆద్యంతం జై శ్రీరామ్ నినాదాలతో తమ భక్తిని చాటుకున్నారు.వారి ఈ ప్రయత్నంపై అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు శ్రీరామకరసేవక్ పాల్వాయి భాస్కర్ రావు .

# బాలికల సంరక్షణకు రూ.50వేల ఆర్థిక సహాయం

నేరేడుచర్లటౌన్ జనవరి 24 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులను కోల్పోయిన మేడారం గ్రామానికి చెందిన ముగ్గురు ఆడపిల్లల సంరక్షణభారం వహిస్తున్న బీమా సైదమ్మ అమ్మమ్మ సంరక్షణలో నాగార్జున గ్రామీణ బ్యాంక్ వద్ద చిన్న గదిలో జీవిస్తున్న ముగ్గురు ఆడపిల్లల సంరక్షణ కోసం రూ.50వేలఆర్థిక సహాయాన్ని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొణతం వెంకటరెడ్డిలు బుధవారం అందజేశారు. మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి రూ.10వేలు, క్లబ్ సభ్యులు రూ.40వేలు కలిపి మొత్తం రూ.50వేలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ ముగ్గురు ఆడపిల్లలను ఆదుకోవడం సేవే మార్గంగా లయన్స్‌క్లబ్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛార్టర్డ్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, ఎంజెఎఫ్ కె.శ్రీనివాసరెడ్డి, కొప్పుల రంగారెడ్డి, వల్లంశెట్ల రమేష్‌బాబు, భువనగిరి అంజయ్య, గుండా సత్యనారాయణ, రాచకొండ అంజయ్య, ఎస్‌కె.యూసుఫ్,ఎం.సైదులు, కనకయ్య, జి.రంగారెడ్డి, కె.సూర్య నారాయణరెడ్డి, కట్ట జాజిరెడ్డి, వీరయ్య, కట్ట మాధవి, స్రవంతి, జి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన చల్లాతేజ

**నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త** :మండలం కేంద్రంలో పలువురిని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లాతేజ.మండల కేంద్రంలోని వైఎస్సార్ కాలనీలోని ఆవుదొడ్డి రాములు తల్లి మరణానికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పట్టణ కేంద్రంలోని చింతకింది సుమన్ తల్లి అంబ రమణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.0 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసి దూదిమెట్ల సత్తయ్య, సీనియర్ నాయకులు నట్టు సత్తయ్య, కొండపాకగూడెం గ్రామ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చలో హైద్రాబాదు...

నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అధ్యక్షతన నేడు హైద్రాబాదులో ఎల్‌బి స్టేడియంలో జరుగనున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు హాజరుకానున్నారని ఆయన అన్నారు.

# వికాసిత్ భారత్ కార్యక్రమం

పెద్దవూర, జనవరి 24:ప్రభాతవార్త



మండలంలోని చలకుర్తి గ్రామంలో వికాసిత్ భారత్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలపల్లి లలితవెంకట్‌రెడ్డి, ఎస్‌బీఐ మేనేజర్ అశోక్‌కుమార్, ఉపసర్పంచ్ పిల్లి శంకర్, గ్రామ కార్యదర్శి దస్రునాయక్, సుధాకర్‌రెడ్డి, వీరయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సర్దార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

పెద్దవూర, జనవరి 24:ప్రభాతవార్త



బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కమలాబాయి అన్నారు. బుధవారం పోతునూర్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువులో రాణించాలన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయమ్మ, పూర్ణమ్మ, కల్పన, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి డ్రైవర్లు సంస్థకే రథసారథులు ..డిఎం

నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త:రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో బస్సులను నడిపే డ్రైవర్లు కేవలం బస్సులకే కాదు సంస్థకు రథసారథులని నార్కట్‌పల్లి బస్ డిపో మేనేజర్ వెంకటమ్మ కొనియాడారు.ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకునే డ్రైవర్స్ డే సందర్భంగా డిపోలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఎంతో జాగ్రత్తతో బస్సును నడిపి ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లు సంస్థ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని ఆమె అన్నారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు పి.సత్తయ్య, ఎం.ఎస్.రెడ్డి లకు గులాబి పూలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహ్మ, ఎల్‌హెచ్ యాసిన్ అలి, టిఐ3 ఎం.వి.చారి, కంట్రోలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజులలో అభయ హస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





మొదటి పేజీ తరువాయి

అలాగే హాజీపూర్ గ్రామంలో రూ.40లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇదే హాజీపూర్ గ్రామంలో నర మానవునికి బలైపోయిన బాలికల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. వారి కుటుంబాలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు జరిగిన సంఘటన స్పందించి వారికి ఓదార్పుగా ఆర్థిక సాయం కూడా చేశానని అన్నారు. అలాగే వారి కుటుంబంలో అర్హులైన వారికి ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. 17 కోట్లతో కొలనుపాక బ్రిడ్జి పనులను శంకుస్థాపన చేశామని అన్నారు. జైన దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతిరోజు రాష్ట్రంలో 40 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్య సహాయం కింద రూ.ఐదు లక్షల నుండి రూ.10లక్షల వరకు పెంచి అండగా ఉన్నామని తెలిపారు. చెప్పిన పనులే కాకుండా, చెప్పని పనులు కూడా చేస్తున్నామని అన్నారు. చీకటిమామిడి - వడపర్తి, నాగినేనిపల్లి - అనంతారం, మర్యాల - చీకటిమామిడి రోడ్ల పనులు వారం రోజుల్లో టెండర్ పిలిచి పనులు చేపడతామని అన్నారు. ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ, మార్చిలో గ్రూప్-2 నిర్వహిస్తామని, అలాగే నిరుద్యోగ యువకులకు ఉదోయగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. హాజీపూర్‌లో బ్రిడ్జి నిర్మాణంతో



బొమ్మలరామారం మండల ప్రజలకు దూరాభారం తగ్గుతుందని, బ్రిడ్జి నిర్మాణానికి సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డికి ఈ సందర్భంగా మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలవడానికి బొమ్మలు రావడం మండల ప్రజలు అత్యధిక మెజార్టీ ఇచ్చి నన్ను ఈ మండలానికి అత్యధికంగా అభివృద్ధి చేయడానికి బూస్టలాగా ఓట్లతో వారిచ్చిన మెజారిటీని రానున్న రోజుల్లో ప్రభుత్వం తరపున అభివృద్ధి చూపిస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి అర్హులైన వారందరికీ అందజేసేలా చూస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుకు ఎంపికైన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట




శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అవార్డుకు ఎంపికయ్యారు. నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకోనున్నారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల సమయంలో సమర్థవంతంగా విధులను నిర్వహించినందుకు గాను చిత్తశుద్ధితో పనిచేసినందుకు గాను కలెక్టర్‌ను అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఎన్నికల సంఘం అధికారులు, జిల్లా అధికారులు కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

## పానగల్ విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం



నార్కట్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త

ఇటీవలి మండల , జిల్లా , రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఎస్‌సిఈఆర్‌టి వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ హరిచందన బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. నల్లగొండ మండలం పానగల్ కు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలకు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థినులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలు మరియు మొమెంటోలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ముఖ్యంగా అమ్మాయిలకు కొద్దిపాటి ప్రోత్సాహం అందించినా ఎంతో మంచి ఫలితాలను సాధించగలరని వారు నిరూపించారని ఆమె అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

### రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్



**కట్టంగూర్,జనవరి 24,ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని, హామీలను విస్మరిస్తే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీటిసి తరాల బలరామ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రాణాలు పణంగా పెట్టి కెసిఆర్ స్వరాష్ట్రాన్ని సాధించారని, రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌తోనే కొత్త రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకంతో రెండు పర్యాయాలు ప్రజలు తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అకుంఠిత దీక్షతో పనిచేసే అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా వినూత్న సంక్షేమ పథకాలను అమలుచేయడంతోపాటు అభివృద్ధిలోనూ తెలంగాణను దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అయినప్పటికీ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, ప్రజాతీర్పును తమ పార్టీ గౌరవిస్తుందని చెప్పారు. గత ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టంచేశారు. తమ పార్టీకి సంస్థాగతంగా బలమైన కేడర్ ఉందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అధికంగా తమపార్టీ వారే ఉన్నారన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పటిష్టమైన కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. త్వరలో మండల,జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు అనుబంధ విభాగాల కార్యవర్గాలను ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికలకు క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఫిబ్రవరిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేస్తామని, ఈ సమావేశాలకు అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కట్టంగూరు జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి,పామనగుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాషా, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని మంటగలిపిన వేళ..

### ఏ తల్లి కన్నదో..ఎందుకు భారమైందో

### అప్పుడే పుట్టిన బాలుడిని చెత్త కుప్పలో పడేసిన వైనం

**కొండమల్లేపల్లి 24 ప్రభాతవార్త :** మానవత్వం మంటగలిసింది. ఆ చిన్నారిని ఏ తల్లి కన్నదో గాని అభం శుభం తెలియని పసిబిడ్డను గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకుప్పలో పడేసిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కొండమల్లేపల్లి పట్టణంలోని నడిబొడ్డున గల వాసవి బజార్‌లోని కల్లు చంద్రారెడ్డి ఇంటి వెనక వైపు గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన మగ శిశువును చెత్తకుప్పలో వేయడంతో శిశువు ఏడుస్తున్న శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు వెళ్లి చూడగా పసికందు చెత్తకుప్పలో ఉండడంతో చూసి వెంటనే అంగన్‌వాడీలకు సమాచారం అందించారు. అంగన్‌వాడీలు ఘటన స్థలానికి వచ్చి శిశువును పరిశీలించగా ప్రాణాలతో ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ వీరబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రాణాలతో ఉన్న మగ పసికందును వైద్యం నిమిత్తం ప్రభుత్వ వాహనంలో దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. వైద్యులు పసికందుకు ప్రథమ చికిత్స చేసి శిశువుకు ఆక్సిజన్ అందడం లేదని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ పిల్లల ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడిగె లక్ష్మీశ్రీ, శంకర్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు కోట్ల శోభ, బూడిద జ్యోతి, మహిళ మండలి అధ్యక్షురాలు ధనమ్మ, ఆయా మాణిక్యమ్మ కుంభం యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

